RNI NO:TELTEL/2022/81794

# వాస్తవ తెలంగాణ
VASTHAVA TELANGANA DAILY
నిజం మా నైజం
PUBLISHED FROM: TELANGANA & ANDHRAPRADESH

www.vasthavatelangana.com
ఎడిటర్ : చింతల రామకృష్ణ సంపుటి : 13 సంచిక : 204 గురువారం, డిసెంబర్ 04 2025, పేజీలు - 8 వెల : 3/-




# రెండున్నరేళ్లు పూర్తయ్యేలోగా
# లక్ష ఉద్యోగాలు భర్తీ చేస్తాం



**సిద్దిపేట, డిసెంబరు3 :** రాష్ట్రంలో ఉద్యోగాల భర్తీపై తెలంగాణ ముఖ్యమంత్రి ఎ. రేవంత్‌రెడ్డి కీలక ప్రకటన చేశారు. తమ ప్రభుత్వంలో ఇప్పటికే 60 వేల ఉద్యోగాలు ఇచ్చామని.. త్వరలో మరో 40 వేల ఉద్యోగాలు ఇస్తామని స్పష్టం చేశారు. రెండున్నరేళ్ల పాలన పూర్తయ్యేలోగా లక్ష ఉద్యోగాలు పూర్తి చేస్తామని పేర్కొన్నారు. ఇవాళ(బుధవారం) హుస్నాబాద్‌లో సీఎం రేవంత్ రెడ్డి పర్యటించారు. పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేశారు. రూ.262.68 కోట్ల విలువైన అభివృద్ధి పనులకు శ్రీకారం చుట్టారు. అనంతరం ప్రసంగించారు సీఎం రేవంత్‌రెడ్డి.సర్దార్ సర్వాయి పాపన్నగౌడ్ హుస్నాబాద్ నుంచే.. బహుజనులు దండు కట్టి ఉద్యమించారని వ్యాఖ్యానించారు. తెలంగాణ ఉద్యమం ఇక్కడి నుంచే ఉవ్వెత్తున ఎగసిపడిందని గుర్తుచేశారు. 2004లో కరీంనగర్ గడ్డ నుంచే తెలంగాణ ఇస్తానని ఏఐసీసీ అగ్రనేత సోనియాగాంధీ మాట ఇచ్చి నిలబెట్టుకున్నారని చెప్పుకొచ్చారు. 2014లో స్వరాష్ట్ర ఆకాంక్షను సోనియాగాంధీ నెరవేర్చారని వ్యాఖ్యానించారు.50 లక్షల కుటుంబాలకు 200 యూనిట్ల కరెంట్ ఉచితంగా ఇస్తున్నామని గుర్తుచేశారు. కేసీఆర్ హయాంలో గజ్వేల్, సిద్ధిపేట, సిరిసిల్లలో నిధులు ఎక్కువగా ఇచ్చారని.. మిగిలిన ప్రాంతాలను పూర్తిగా నిర్లక్ష్యం చేశారని ధ్వజమెత్తారు. హుస్నా బాద్‌కు పదేళ్లు నిధులెందుకు ఇవ్వలేదు..? అని ప్రశ్నల వర్షం కురిపించారు. గౌరవెల్లి ప్రాజెక్టుకు ఎన్ని నిధులైనా ఇచ్చి పూర్తి చేస్తామని హామీ ఇచ్చారు. బీఆర్ఎస్ హయాంలో లాగా హుస్నాబాద్‌ను నిర్లక్ష్యం చేయబోనని చెప్పుకొచ్చారు. గత పదేళ్లలో ఎవ్వరికీ డబుల్ బెడ్ రూం ఇళ్లు ఇవ్వలేదని ఫైర్ అయ్యారు. ప్రజా సమస్యలను పరిష్కరించడంలో పూర్తిగా అలస్వతం ప్రదర్శించారని సీఎం రేవంత్‌రెడ్డి తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు..

## మన్మోహన్ ప్రధానిగా మీకు సహకరించారు కదా,
## అలాగే మాకు చేయండి



**ఢిల్లీ :** ఢిల్లీ పర్యటనలో తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి, ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క బుధవారం ప్రధాని నరేంద్ర మోదీతో భేటీ అయ్యారు. భారత్ ఫ్యూచర్ సిటీలో ఈ నెల 8, 9 తేదీల్లో నిర్వహించే తెలంగాణ రైజింగ్-2047 గ్లోబల్ సమిట్‌కు ప్రధాని మోదీని ఆహ్వానించారు. అంతకు ముందు కేంద్ర ఐటీ, రైల్వేశాఖ మంత్రి అశ్విని వైష్ణవ్‌తో సీఎం, డిప్యూటీ సీఎం భేటీ అయ్యారు.కేంద్రమంత్రి మనోహర్‌లాల్ ఖట్టర్‌ను కూడా ముఖ్యమంత్రి ఆహ్వానించారు. పలువురు కేంద్ర మంత్రులతో పాటు లోక్‌సభలో ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ, ప్రియాంక గాంధీని కూడా సీఎం ఆహ్వానించారు. కాగా, మంగళవారం రాత్రి ఏఐసీసీ అధ్యక్షుడు ఖర్గేను సీఎం రేవంత్‌రెడ్డి కలిసి గ్లోబల్ సమిట్‌కు రావాలని అందజేసిన సంగతి తెలిసిందే.ఆయనలా మీరూ మాకు సహకరించండి : మన్మోహన్ సింగ్ ప్రధానిగా ఉన్నప్పుడు గుజరాత్‌కు మద్దతిచ్చారని సీఎం రేవంత్? రెడ్డి మోదీకి గుర్తుచేశారు. మన్మోహన్ మద్దతుతో గుజరాత్ మోడల్ రూపొందించారని మోదీతో రేవంత్ చెప్పారు. మోదీ దీనికి బదులిస్తూ మన్మోహన్ ప్రధానిగా ఉన్నప్పుడు గుజరాత్ అభివృద్ధికి సహకరించారని అన్నారు. మన్మోహన్ గుజరాత్ మోడల్‌కు సహకరించినట్లు తెలంగాణకు మీరూ సహకరించాలని రేవంత్ మోదీని కోరారు. కేంద్రం సహకారంతో తెలంగాణ మోడల్ సృష్టిస్తామని ప్రధానితో రేవంత్ చెప్పారు. తెలంగాణకు తప్పనిసరిగా అవసరమైన సహకారాన్ని అందిస్తామని మోదీ హామీ ఇచ్చారు.

# ఆరావళి కొండలపై కేంద్రం చర్యలు
## - డెత్ వారెంట్ ఇచ్చినట్లే: సోనియా గాంధీ



**న్యూ ఢిల్లీ :**ఆరావళి పర్వతాల భౌగోళిక స్వరూపాన్ని మార్చేలా కేంద్ర ప్రభుత్వం తీసుకుంటున్న చర్యలపై కాంగ్రెస్ అగ్రనేత సోనియా గాంధీ మండిపడ్డారు. ఇది డెత్ వారెంటేనని ఆగ్రహం వ్యక్తం చేశారు. ప్రభుత్వ విధానాల్లో పర్యావరణంపై నిర్లక్ష్యానికి ఇది నిదర్శనమని ఆరోపించారు. వాటిని వెంటనే ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేశారు. భారత్ పర్యావరణంపై హిందీలో రాసిన ఓ వ్యాసంలో ఈ మేరకు పేర్కొన్నారు."గుజరాత్ నుంచి రాజస్థాన్? మీదుగా హరియాణా వరకు విస్తరించిన ఆరావళి శ్రేణి భారత భౌగోళిక స్వరూపం, చరిత్రలో కీలక పాత్ర పోషించింది. ఇప్పటికే అక్రమ మైనింగ్‌తో నాశనం అవుతున్న ఈ కొండలకు మోదీ ప్రభుత్వం దాదాపు డెత్ వారెంట్ ఇచ్చింది. 100 మీటర్ల కంటే తక్కువ ఎత్తులో ఉన్న కొండల్లో మైనింగ్?కు అనుమతిచ్చింది. ఇది ఆరావళి శ్రేణిలోని 90 శాతం భాగాన్ని నాశనం చేయడానికి మాఫియాకు బహిరంగంగా ఆహ్వానించినట్లే. ప్రభుత్వ విధానాల్లో పర్యావరణంపై కొనసాగుతున్న నిర్లక్ష్యానికి ఇది నిదర్శనం. ఇది వన్యప్రాణుల రక్షణ చట్టాన్ని ఉల్లంఘించడమే అవుతుంది.

**-సోనియా గాంధీ, కాంగ్రెస్ అగ్రనేత**

చట్టాలను బలహీనరిచే కేంద్రంఆరావళి పర్వతాలు థార్ ఎడారి విస్తరణను అరికట్టాయని సోనియా గాంధీ వ్యాసంలో వివరించారు. 'రాజస్థాన్‌లోని చిత్తోర్‌గఢ్, రణథంబోర్ వంటి కోటలకు రక్షణగా నిలిచాయి. ఉత్తర-పశ్చిమ భారతీయ సమాజాల ఆధ్యాత్మిక పునాదిగా ఉన్నాయి. అక్రమ మైనింగ్ ద్వారా ఇప్పటికే నాశనమైన ఈ కొండలపై మోదీ ప్రభుత్వం ఇప్పుడు డెత్ వారెంట్‌పై సంతకం చేసేందుకు సిద్ధంగా ఉంది. ఆరావళి చివరి భాగంలో ఉన్న ఢిల్లీ మరోసారి గాలి కాలుష్యాన్ని ఎదుర్కొంటుంది. దుమ్ము, పొగ, కాలుష్య కణాలు కోట్లాది మంది ప్రజలను నెమ్మదిగా చంపుతున్నాయి. పది నగరాల్లో సంవత్సరానికి 34,000 మరణాలు జరుగుతున్నాయని గణంకాలు చెబుతున్నాయి. అధికారంలోకి వచ్చినప్పడి నుంచి మోదీ ప్రభుత్వం పర్యావరణ పరిరక్షణపై నిర్లక్ష్యంగా వ్యవహరిస్తోంది. ప్రకృతి వనరులను దోపిడీ అయ్యేలా మార్పులు చేయడం, చట్టాలను బలహీనపరచడం ఇవి ప్రభుత్వ ధోరణిగా మారాయి. పర్యావరణ మంత్రిత్వ శాఖ నిబంధనలు అమలు చేసే సంస్థ కాదు. వాటిని బలహీనపరిచే కేంద్రంగా మారింది' అని సోనియా గాంధీ ఆరోపించారు.నవంబర్ 20న, మాజీ సీజేఐ బీఆర్ గవాయ్ నేతృత్వంలోని సుప్రీంకోర్టు ధర్మాసనం, పర్యావరణ మంత్రిత్వ శాఖ ఇచ్చిన ఆరావళి పరిధిని మార్పును ఆమోదించింది. ఆరావళి పర్వతాల్లో మైనింగ్ కోసం చేసిన సిఫారుసులను కూడా ఆమోదించింది. సుస్థిర మైనింగ్ కోసం నిర్వహణ ప్లాన్‌ను సిద్ధం చేయాలని పర్యావరణ మంత్రిత్వశాఖను సుప్రీం ధర్మాసనం ఆదేశించింది. ఈ ప్రణాళిక పూర్తయ్యే వరకు కొత్త మైనింగ్ లీజులు మంజూరు చేయకూడదని పేర్కొంది. మైనింగ్‌కు అనుమతించేవి, పర్యావరణపరంగా సున్నితమైన, సంరక్షణకు కీలకమైన ప్రాంతాలు గుర్తించాలని, అలాగే మైనింగ్ అనంతరం పునరుద్ధరణ, పునరావస చర్యలను చేర్చాలని తెలిపింది.ప్రపంచంలోనే పురాతనమైన పర్వతశ్రేణుల్లో ఆరావళి ఒకటి. వాటిలో మితిమీరిన మానవ కార్యకలాపాలు, వనరుల దోపిడీ కొనసాగుతున్నాయనే ఆరోపణలు ఉన్నాయి. దానివల్ల పలు రాష్ట్రాలతో పాటు రాజధాని ఢిల్లీ ప్రాంతం సైతం భవిష్యత్తులో తీవ్ర వాతావరణ దుష్పరిణామాలతో ప్రమాదం పొంచి ఉందని ఎప్పటినుంచో ఆందోళనలు వినిపిస్తున్నాయి.

## తెలంగాణ ప్రజలకు అలర్ట్



**హైదరాబాద్:** తెలంగాణ వ్యాప్తంగా మబ్బులు కమ్మేశాయి. వాతావరణం మొత్తం చల్లగా మారిపోయింది. వర్ష సూచనలు కనిపిస్తున్నాయి. బుధవారం మధ్యాహ్నం హైదరాబాద్‌లోని పలు ప్రాంతాల్లో కొన్ని సెకన్ల పాటు చినుకులు పడి ఆగిపోయాయి. దక్షిణ తెలంగాణతో పాటు హైదరాబాద్‌లో వర్షం కురిసే అవకాశం ఉందని తెలంగాణ వెదర్‌మ్యాన్ ఎక్స్ ఖాతా పేర్కొంది. ఈ రోజు నుంచి ఉత్తర తెలంగాణలో వాతావరణం మరింత చల్లగా మారనుందని తెలిపింది. ఇప్పటికే చలి వాతావరణంతో అల్లాడుతున్న తెలంగాణ ప్రజలు పెరగనున్న చలితో మరింత ఇబ్బంది పడాల్సి వస్తుంది. రాయల సీమ ప్రాంతాల్లో ఈ రోజు భారీ నుంచి అతి భారీ వర్షం కురిసే అవకాశం ఉందని భారత వాతావరణ శాఖ తెలిపింది. మరో నాలుగు రోజుల పాటు దేశంలోని పలు రాష్ట్రాల్లో చలి వాతావరం కొనసాగే అవకాశం ఉందని వెల్లడించింది. పంజాబ్, హర్యానా, వాతావరణం కొనసాగుతుందని తెలిపింది. ఉత్తర రాజస్థాన్‌లో 4 నుంచి 6వ తేదీ వరకు, 6,7 తేదీల్లో చలి వాతావరణం కొనసాగే అవకాశం ఉందని వెల్లడించింది.

## ఎన్నికల పిటిషన్లపై పూర్తి స్థాయి డాక్యుమెంట్లు
## పరిశీలించిన తర్వాతే విచారణ




**హైదరాబాద్ :**పంచాయతీ ఎన్నికల రిజర్వేషన్లకు సంబంధించి దాఖలైన పిటిషన్లపై పూర్తి స్థాయి దస్త్రాలను సమర్పించాలని సీజే ధర్మాసనం పిటీషనర్ల న్యాయవాదులను ఆదేశించింది. ఆ తర్వాతే విచారణ చేపడతామని పేర్కొంది. 2011 జనాభా లెక్కల ప్రకారం ఎస్సీ, ఎస్టీలకు సర్పంచ్ పదవుల్లో రిజర్వేషన్‌లు కేటాయించడాన్ని సవాలు చేస్తూ దాఖలైన ఆరు పిటీషన్లు దాఖలయ్యాయి. వాటిపై జస్టిస్ టి. మాధవీదేవి మంగళవారం విచారణ చేపట్టారు. అనంతరం ఈ పిటిషన్లను డివిజన్ బెంచ్ ముందు ఉంచాలని రిజిస్ట్రీని ఆదేశించారు.2011 జనాభా లెక్కల ప్రకారం : ఎస్సీ, ఎస్టీ జనాభా తక్కువ ఉన్నచోట, లేని చోట కూడా ఆయా కులాల వాళ్లకు రిజర్వేషన్లు కేటాయించారని, మరికొన్ని చోట్ల పోటీ చేయడానికి అభ్యర్థులు కూడా లేనప్పటికీ రిజర్వేషన్? కేటాయించారని న్యాయమూర్తి పేర్కొన్నారు. అయితే వాటిని సవరించి తాజా జనాభా ప్రాతిపదికన రిజర్వేషన్లు కేటాయించేలా ఉత్తర్వులు ఇవ్వాలని కోరారు. ప్రభుత్వ ప్రత్యేక న్యాయవాది వాదనలు వినిపిస్తూ 2011 జనాభా లెక్కల ప్రకారం మాత్రమే పరిగణనలోకి తీసుకుని ప్రభుత్వ ఎస్టీ, ఎస్సీలకు రిజర్వేషన్‌లు కల్పించిందన్నారు.డివిజన్ బెంచ్ తగిన నిర్ణయం తీసుకోవాలి : పిటిషన్?దార్లు కోరినట్లు పంచాయతీలను ఇతరులకు రిజర్వు చేయాలంటూ ఉత్తర్వులు జారీ చేస్తే అవి రోస్టర్? ప్రకారం కేటాయించిన రిజర్వేషన్లపై ప్రభావం చూపే అవకాశం ఉండటంతో పాటు విస్తృత పరిణామాలకు దారి తీస్తుందని చెప్పారు. అందువల్ల పంచాయతీల ఎన్నికలపై డివిజన్? బెంచ్? తగిన నిర్ణయం తీసుకోవాల్సి ఉందని న్యాయమూర్తి చెప్పారు. పిటిషన్లను డివిజన్ బెంచ్ ముందుంచాలంటూ రిజిస్ట్రీని ఆదేశించారు. ఈ నేపథ్యంలో పిటిషన్లను విచారించాల్సిందిగా రిజిస్ట్రి ఇవాళ హైకోర్టు ప్రారంభంలోనే కోరారు. పరిశీలించిన హైకోర్టు చీఫ్ జస్టిస్ పూర్తి స్థాయి డాక్యుమెంట్లు పరిశీలించిన తర్వాతే విచారిస్తామని ధర్మాసనం తెలిపింది. ఈ మేరకు డాక్యుమెంట్లు అందించాలని ప్రభుత్వానికి నోటీసులు జారీ చేశారు.

# భూదార్ కార్డులపై కీలక నిర్ణయం



**హైదరాబాద్, డిసెంబరు3 :** భూదార్ కార్డులపై తెలంగాణ ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. ఈ క్రమంలో మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి మీడియాతో మాట్లాడి ఇందుకు సంబంధించిన వివరాలు వెల్లడించారు. భూదార్ కార్డులు సిద్ధం చేశామని.. స్థానిక సంస్థల ఎన్నికల తర్వాత అందజేస్తామని చెప్పుకొచ్చారు. రెండో విడతలో 373 నక్షలేని గ్రామాల్లో సర్వే చేస్తామని..ఎన్నికల తర్వాత భూదార్ కార్డులు అందజేస్తామని తెలిపారు.ధరణిని బంగాళాఖాతంలో వేశాం: మంత్రి పొంగులేటిరెండేళ్ల ప్రజా పాలనలో కేసీఆర్ హయాంలో తీసుకువచ్చిన ధరణిని బంగాళాఖాతంలో వేశామని విమర్శించారు. ప్రజలు మెచ్చే భూ భారతి చట్టాన్నితమ ప్రభుత్వంలో తీసుకువచ్చామని పేర్కొన్నారు. పైలట్ ప్రాజెక్ట్ కింద నక్షలేని 5గ్రామాల్లో భూ సర్వే పూర్తి చేశామని వివరించారు. బుధవారం తెలంగాణ సచివాలయంలో మీడియాతో మంత్రి పొంగులేటి మాట్లాడారు. 6వేల మంది వీఆర్ఏలను నియమించామని తెలిపారు.3490మంది సర్వేయర్లకు లైసెన్స్‌లు ఇచ్చామని చెప్పుకొచ్చారు. ఒక్కో రెవెన్యూ గ్రామానికి సర్వేయర్లను అలాట్ చేశామని తెలిపారు. రోవర్స్ కొనుగోలు చేసి సర్వేయర్లకు అప్పగిస్తున్నామని పేర్కొన్నారు. కేసీఆర్ హయాంలో రెవెన్యూ వ్యవస్థను పూర్తిగా కుప్ప కూల్చారని..తమ ప్రభుత్వం సరిచేస్తున్నామని వివరించారు. 59 సబ్ రిజిస్ట్రార్ ఆఫీసులను అధునాతనంగా నిర్మిస్తున్నామని మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి పేర్కొన్నారు.

# నా వ్యాఖ్యలపై అసత్య
# ప్రచారం చేస్తున్నారు



**ఢిల్లీ, డిసెంబరు3 :** తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ఢిల్లీ పర్యటనలో బిజీ బిజీగా ఉన్నారు. ఈ క్రమంలో నేషనల్ మీడియాతో సీఎం మాట్లాడారు. ఈ సందర్భంగా హిందూ దేవుళ్లపై తాను మాట్లాడిన వ్యాఖ్యలపై స్పందించారు. ఈ వ్యాఖ్యలపై సీఎం క్లారిటీ ఇచ్చారు.తాను కాంగ్రెస్ పార్టీలో అంతర్గతంగా మాట్లాడిన విషయాల్లో ముందు వెనక కట్ చేసి కొంతమంది అసత్య ప్రచారం చేస్తున్నారని తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ పదేళ్లు తెలంగాణలో తన నేతృత్వంలోనే కాంగ్రెస్ ప్రభుత్వం ఉంటుందని స్పష్టం చేశారు. ఉత్తర భారతంలో కూడా తనను పాపులర్ చేస్తున్నారని.. ఈ విషయంలో చాలా సంతోషంగా ఉందని పేర్కొన్నారు. హిందూ దేవుళ్లు, హిందూ సమాజం లాంటిదే కాంగ్రెస్ అని కొత్తగా ఎన్నికైన తమ పార్టీ జిల్లా అధ్యక్షులకు చెప్పానని గుర్తుచేశారు సీఎం రేవంత్‌రెడ్డి.ఈ సమావేశంలో పార్టీ నాయకుడిగా ఎలా పనిచేయాలో తాను వివరించానని గుర్తుచేశారు. జూబ్లీహిల్స్ ఉప ఎన్నికలో బీజేపీ డిపాజిట్ కోల్పోవడంతో ఈ విషయాన్ని పెద్దదిగా చేసి వివాదాస్పదం చేస్తోందని ధ్వజమెత్తారు. హిందూ దేవుళ్లు మూడు కోట్ల మంది ఉన్నారని పలు సారూప్యతలు కలిగిన దేవుళ్లు ఉన్నారని తాను చెప్పానని గుర్తుచేశారు. ఈ క్రమంలోనే కాంగ్రెస్ కూడా హిందూ సమాజం లాంటిదేనని తాను వివరించానని సీఎం రేవంత్‌రెడ్డి పేర్కొన్నారు.కాగా, కాంగ్రెస్ జిల్లా అధ్యక్షులకు పలు కీలక అంశాలపై సీఎం రేవంత్‌రెడ్డి (మంగళవారం) దిశానిర్దేశం చేశారు. ఈ విషయంపై సీఎం రేవంత్‌రెడ్డి క్లారిటీ ఇచ్చారు.

## మోదీ ప్రభుత్వం బహుజనులకు బహిరంగంగానే
# ద్రోహం చేస్తుంది



**న్యూ ఢిల్లీ :**కేంద్రంలోని నరేంద్ర మోదీ ప్రభుత్వం దేశంలోని బహుజనులను బహిరంగంగానే ద్రోహం చేస్తుందని కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ ఆరోపించారు. ఒక నిర్దిష్ట ఫ్రేమ్‌వర్క్, ఒక నిర్దిష్ట కాలపరిమితి ప్రణాళిక, ఒక పార్లమెంట్‌లో చర్చ, ప్రజల అభిప్రాయం లేకుండానే కులగణన చేపట్టేందుకు చర్యలు తీసుకున్నారని విమర్శించారు. "జనగణనపై పార్లమెంట్‌లో కేంద్ర ప్రభుత్వాన్ని ప్రశ్న అడిగితే వారి ఇచ్చిన సమాధానం షాకింగ్‌గా ఉంది. దీనిపై ఒక నిర్దిష్ట ఫ్రేమ్‌వర్క్, ఒక నిర్దిష్ట కాలపరిమితి ప్రణాళిక, ఒక పార్లమెంట్‌లో చర్చ, ప్రజల అభిప్రాయం సేకరించలేదు. కనీసం కులగణనను విజయవంతంగా నిర్వహించిన రాష్ట్రాల నుంచి వివరాలు అడిగి తెలుసుకుందామన్న ఆలోచన లేదు. కేంద్రంలోని మోదీ ప్రభుత్వం తీసుకున్న ఈ నిరయం దేశంలోని బహుజనులకు బహిరంగంగానే ద్రోహం చేస్తున్నారు." అని రాహుల్ గాంధీ అన్నారు.అంతకుముందు జనగణన వివరాలు, కాల వ్యవధి, ప్రశావళి సహా నిబంధనలు చెప్పాలంటూ కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ లోక్‌సభలో కేంద్రాన్ని ప్రశ్నించారు. ముసాయిదా ప్రశ్నలు ప్రచురించి వీటిపై ప్రజలు, ప్రజాప్రతినిధుల నుంచి సలహాలు అడిగే ప్రతిపాదన ప్రభుత్వానికి ఉందా అని అడిగారు. దీంతోపాటు వివిధ రాష్ట్రాల్లో నిర్వహించిన కులగణన సర్వేల నుంచి సూచనలు తీసుకుంటారా అని చెప్పాలని కోరారు.

# మనసున్న మహారాజు

**- సేవలో మేటి ఈ చంద్రశేఖరుడు**
**-ఇతరులకు ఆదర్శం యువ నాయకుడు..**
**- ఆయన పేరే ఒక బ్రాండ్**
**- గత 20 సంవత్సరాల నుండి సేవా కార్యక్రమాలు చేస్తున్న యువ నాయకుడు**

**మనోహరబాద్ వాస్తవ తెలంగాణ న్యూస్ ప్రతినిధి నవీన్ :** మెదక్ జిల్లా మనోహరబాద్ మండలం దర్మారాజ్ పల్లి గ్రామానికి చెందిన యాంగ్ అండ్ డైనమిక్ రాష్ట్ర నాయకులుగా దూసుకుపోతున్న ఒక గొప్ప నాయకుడు ప్రజల గుండెల్లో ఆత్మబంధువు గా చిరస్థాయిగా నిలిచిపోయే గొప్ప నాయకుడు మన బాషబోయిన చంద్రశేఖర్ ముదిరాజ్ మెదక్ జిల్లా మనోహరాబాద్ మండలం కొనయిపల్లి గ్రామంలో1983 శుక్రవారం జన్మించారు, ప్రజలకు సేవ చేయాలనే ఉద్దేశ%శీ%తో 20 సంవత్సరాలు క్రితం రాజకీయాలలో చేరి అప్పటి నుంచి తనదైన శైలిలో గత 20 సంవత్సరాల నుండి ప్రజా సేవలు చేస్తూ ప్రతి ఒక్కరి మన్ననలు పొందుతూ తన 20 సంవత్సరాల ప్రజాసేవలో దూసుకుపోతున్నాడు, రాజకీయ ప్రస్థానం సాగుతుంది ఇప్పటివరకు ఏ రాజకీయ నాయకులు చేయనంత విధంగా గ్రామం కోసం తన సొంత నిధులతో ఎన్నో గొప్ప కార్యక్రమాలు గ్రామంలో తాను చేయని పని లేదు సాయం పొందని మనిషి లేరు అని వారి గ్రామస్తులే అంటారు, తన గ్రామం అన్ని గ్రామాలకంటే బాగుండాలని కోరుకునే గొప్ప మహనీయుడు, కొనయిపల్లి గ్రామంలో తన అన్న వదిన తాజా సర్పంచ్ ప్రభావతి నర్సింలు సహాయ సహకారాలతో గ్రామంలోని పేద్దమ్మ గుడి నూతన నిర్మాణానికి తన వంతుగా 5,50000 వేలరూపాయల విరాళం అందజేశారు, కొనయిపల్లి లోని హనుమాన్ దేవాలయ పునః ప్రతిష్టపనకు భారీ విరాళం అందజేసి తన భక్తిని చాటుకున్నారు, ప్రజల కష్టాలను తన కష్టాలుగా అనుకోని తాగునిటికోసం ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని గ్రామస్తుల కొరకు తన తల్లిదండ్రులు భాషబోయిన సత్తమ్మ నారాయణ జ్ఞాపకార్థం 5 లక్షలు సొంత డబ్బులతో మంచినీటి మినరల్ వాటర్ ప్లాంట్ ను ఏర్పాటు చేసి గత 7 సంవత్సరాల నుండి వాటర్ ప్లాంట్ ద్వారా ప్రజల దాహార్తిని తీరుస్తూన్నాడు, వాటర్ ప్లాంట్ కొరకు పర్యవేక్షకుడిని ఏర్పాటు చేసి ప్రతి నెల వేతనం ఇస్తూ ముందుకు సాగుతున్నాడు, నిమిత్తం ఏర్పాటు చేసి సొంత నిధులతో ప్రజల కష్టాలను తీరుస్తున్నాడు, అంతే కాకుండ గ్రామంలో పల్లె ప్రకృతి వనం మరియు డంపింగ్ యార్డ్ కు స్థలం లేకపోవడం తో తన సొంత డబ్బులు పెట్టి మరి 10 గుంటల భూముని కొన్నాడు,







అనంతరం కొన్న భూమిని పల్లె ప్రకృతి వనం. డంపింగ్ యార్డు కొరకు గ్రామ పంచాయతీ పేరు మీద రిజస్టేషన్ చేసి గ్రామానికి విరాళంగా ఇచ్చిన గోప్ప మహనీయుడు, అదే కాకుండా పల్లె ప్రకృతి వనంలో గ్రావెలింగ్ కొరకు మరో 4 లక్షలు ఖర్చు చేసి పల్లె ప్రకృతి వనన్ని అందంగా తీర్చిదిద్దరు, కొనయిపల్లి స్కూల్ బిల్డింగ్ ను రిపేర్ చేయించి స్కూల్ కి పెయింటింగ్ వేయించారు, అదే కాకుండా తన సొంత గ్రామంలో సైతం భక్తుల సహాయార్థం హనుమాన్ దేవాలయానికి 1,30,000 వేలు పెట్టి బాగు చేయించారు,గ్రామంలో ప్రభుత్వం చే ఏర్పాటుచేసిన ఫంక్షన్ హాల్ అభివ ృద్ధికి తన వంతు సహాయం అందించారు, గ్రామంలోని గురు దర్గా అభివ ృద్ధి కోసం తనవంతుగా 2,40,000 వేలు అందించారు, గ్రామం కోసం చేసిన అభివృద్ధి ని ఎరోజు తను ప్రజల్లో చెప్పుకోలేదు. గత ప్రభుత్వం లో గ్రామాన్ని ఉత్తమ స్థానంలో నిలిపి మన్ననలు పొందారు. మనోహరాబాద్ మండలం లో కొనయిపల్లి గ్రామం అంటే ఓ ప్రత్యేక స్థానం ఏర్పడింది, అంటే అది చంద్రశేఖర్ వల్లే అనే చెప్పవచ్చు. పరిశ్రామిక ప్రాంతం కాకున్నా పరిశ్రామిక ప్రాంతంలోని గ్రామాలతో పోటీ పడి అభివ ృద్ధి ని సాధించింది అంటే అది చంద్రశేఖర్ చలువే.ప్రత్యక్షంగా ఎన్నికలలో పోటీలో ఉండకపోయినా ఎంపీ లు ఈటెల రాజేందర్, రఘునందన్ రావు ల అండదండలతో రాజకీయంగా గ్రామానికి సేవ చేయాలని లక్ష్యంతో గ్రామాభివ ృద్ధికి ఎనలేని క ృషి చేస్తున్నారు. గ్రామ అభివ ృద్ధి పనులను తన స్వంత పనులలా, గ్రామ సమస్యలను తన సమస్యలు గా భావించి నిరంతరం అభివ ృద్ధి పాటుపడే నాయకుడు దొరకడం తమ అద ృష్టం అని గ్రామస్తులు భావిస్తారు అంటే అయన సేవలు ఎలాంటి వో అర్థం చేసుకోవచ్చు. రాబోయే ఎన్నికలలో ప్రత్యక్ష పోటీకి సైతం దిగనున్నాడు. ప్రస్తుతం బీజేపీ లో క్రియా శిలకంగా వ్యవహరిస్తూ ప్రభుత్వం అభివృద్ధి పలాలను ప్రజలకు ఎల్లపుడు అందేలా చొరవ తీసుకుంటున్నాడు. ఒక రకంగా చెప్పాలి అంటే ఒకప్పుడు అభివ ృద్ధి కి దూరంగా ఉండే గ్రామాన్ని అన్ని రంగాలలో ముందంజలో ఉండాలి అంటే చంద్రశేఖర్ లాంటి నాయకులు రాజకీయాలలోకి వచ్చి ప్రజా సేవలో ముందుకు సాగాల్సిన అవసరం ఎంతయిన ఉంది.

## కంటోన్మెంట్ సి ఈ ఓ తో భేటీ,పలు విషయాల పై చర్చించిన కంటోన్మెంట్ ఎమ్మెల్యే శ్రీగణేష్



**వాస్తవ తెలంగాణ డైలీ న్యూస్:**.కంటోన్మెంట్ బోర్డు సీఈఓ అరవింద్ కుమార్ ద్వివేది ని కంటోన్మెంట్ ఎమ్మెల్యే శ్రీగణేష్ బుధవారం కంటోన్మెంట్ బోర్డు కార్యాలయంలో కలిసి పలు విషయాలపై చర్చించారు.ముఖ్యంగా బస్తీల పర్యటన సందరరేగా తన ద ృష్టికి ప్రజలు తీసుకువచ్చిన కంటోన్మెంట్ బోర్డు పరిధిలోని సమస్యలను త్వరితగతిన పరిష్కరించాలని, ఈనెల 10 వ తేదీన నిర్వహించనున్న కంటోన్మెంట్ వాణి కార్యక్రమంలో సీఇఓతో పాటు బోర్డు అధికారులందరూ పాల్గొని ప్రజలు అందించే వినతులను స్వీకరించి పరిష్కారానికి క ృషి చేయాలని చెప్పారు . అలాగే నియోజకవర్గంలో చేపట్టవలసిన పలు అభివ ృద్ధి కార్యక్రమాల గురించి చర్చించడంతో సి ఈ ఓ తప్పకుండా ఎమ్మెల్యే తన ద ృష్టికి తీసుకువచ్చిన అన్ని విషయాలపై ద ృష్టి సారిస్తానని, కంటోన్మెంట్ ప్రజా వాణి కార్యక్రమంలో అందరం తప్పకుండా పాల్గొంటామని చెప్పారు.

## జవహార్ నగర్ పశ్చిమ శాఖ అధ్యక్షులు కమలాకర్ ఆధ్వర్యంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి దిష్టిబొమ్మ దహనం





**కప్రా మండలం వాస్తవ తెలంగాణ న్యూస్/** మేడ్చల్ జిల్లా కాప్రా మండలం జవహర్ నాగర్ పశ్చిమ శాఖ ఆధ్వర్యంలో రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి దిష్టి బొమ్మా దహనం చేశారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అధికార మదంతో, అన్యమత ఓటర్లను మరియు నాయకుల మెప్పు పొందుట కొరకై, హిందు దేవుళ్ళ గురించి తప్పుగా మాట్లాడిన తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి అనుముల రేవంత్ రెడ్డి మాటలను వ్యతిరేకిస్తూ,బిజెపి పార్టీ జవహర్ నగర్ పశ్చిమ శాఖ ఆధ్వర్యంలో రేవంత్ రెడ్డి దిష్టిబొమ్మను దహనం చేశాము అని తెలిపారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఓబీసీ మోర్చా అధికార ప్రతినిధి రంగుల శంకర్ నేత, రాష్ట్ర దళిత మోర్చా కార్యదర్శి ముత్యం సుజాత, జిల్లా దళిత ఉపాధ్యక్షులు మరాటి బాబు, మాజీ బిజెపి ఉపాధ్యక్షులు నరేష్ యాదవ్, మాజీ బీజేవైఎం అధ్యక్షులు రామ్ నాయక్, జవహర్ నగర్ ప్రధాన కార్యదర్శులు వేపుల సన్నీ, ముచ్చర్ల యాదగిరి, ఉపాధ్యక్షులు శ్రీనివాస్ రెడ్డి, మహేష్ గౌడ్, వనబోజు రాజేశ్వరి, మాజీ కార్యదర్శి శ్రావణ్ కుమార్ పటేల్, గంప రాజశేఖర్ గుప్తా, ఓబీసీ మోర్చా అధ్యక్షులు రాఘవేంద్ర చారి, కార్యదర్శి మహేందర్ ముదిరాజ్, మహిళా మోర్చా అధ్యక్షురాలు లక్ష్మిరెడ్డి, బీజేవైఎం ప్రధాన కార్యదర్శి చందు కురుమ, ఉపాధ్యక్షులు రాహుల్ సింగ్, కిసాన్ మోర్చా అధ్యక్షులు కొంపెల్ల చంద్రశేఖర్, గిరిజన మోర్చా రాజు నాయక్, బిజెపి జవహర్ నగర్ తూర్పు శాఖ ప్రధాన కార్యదర్శులు బొమ్మ యాదగిరి నేత, పుల్లూరి అనిల్ గుప్తా, మందుల శ్రీధర్, విషు?వర్ధన్ రెడ్డి, పాల్గొన్నారు.

## రేవంత్ రెడ్డి వెంటనే ప్రజలకు క్షమాపణ చెప్పాలి నామినేటెడ్ సభ్యురాలు నర్మాద డిమాండ్



**వాస్తవ తెలంగాణ డైలీ న్యూస్:** కంటోన్మెంట్ రాష్ట్ర ముఖ్యమంత్రి శ్రీ రేవంత్ రెడ్డి హిందూ దేవుళ్ళ పైన చేసిన అనుచిత వ్యాఖ్యలను తీవ్రంగా ఖండిస్తూ,ఆ వ్యాఖ్యల పైన వెంటనే క్షమాపణలు చెప్పాలంటూ భారీగా నిరసనర్యాలీనీ కంటోన్మెంట్ బోర్డ్ పరిధిలోని జె బి ఎస్ ప్రాంతంలో కంటోన్మెంట్ బీజేపీ నాయకుల ఆధ్వర్యం లో నిర్వహించడం జరిగింది.ఈ కార్యక్రమంలో కంటోన్మెంట్ బోర్డ్ నామినేటెడ్ మెంబర్ బానుక నర్మద మల్లికార్జున్ మరియు కంటోన్మెంట్ బీజేపీ కన్వీనియర్ విజయానంద,బీజేపీ కార్పొరేటర్ కొంతం దీపికా,బిజెపి సీనియర్ నాయకులు టోపీ శంకర్,మాచర్ల శ్రీనివాస్,విజయరామరాజు,భాగ్యమ్మ, సతీశ్, మరియు కంటోన్మెంట్ బోర్డ్ 9 వార్డ్ ల అధ్యక్షులు మరియు మాజీ అధ్యక్షులు,బిజెపి నాయకులు, కార్యకర్తలు పాల్గొనటం జరిగింది.

## రేవంత్ రెడ్డి చేసినా అనుచిత వాఖ్యలకు దమ్మాయిగూడ బీజేపీ నాయకుల నిరసన.

**- బీజేపీ అధ్యక్షులు నరేష్ పటేల్**



**కీసర మండలం వాస్తవ తెలంగాణ న్యూస్/** మేడ్చల్ జిల్లా భారతీయ జనతా పార్టీ దమ్మాయిగూడ మున్సిపాలిటీ ఆధ్వర్యంలో ఈరోజు తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి హిందూ దేవీ దేవతల పైన చేసిన అనుచిత వాక్యాలకు నిరసనగా పెద్ద ఎత్తున ధర్నా కార్యక్రమం చేసి నిరసన తెలియజేయడం జరిగింది.ఈ కార్యక్రమంలో దమ్మాయిగూడ మున్సిపాలిటీ అధ్యక్షులు తోట నరేష్ పటేల్, మేడ్చల్ జిల్లా బీజేపీ నాయకులు గాలి సంపత్ యాదవ్, బాపిరెడ్డి,సుజాత నాయక్, మహిళా మోర్చా అధ్యక్షురాలు రొట్టం ప్రశాంతి ,సాహితీ మరియు ప్రధాన కార్యదర్శి తడుక క ృష?, బలరామ్ ఠాకూర్, ఉపాధ్యక్షుడు బిల్లకంటి ధర్మేంద్ర గుప్తా, మహేందర్ రెడ్డి, రొట్టం సురేశ్, అర్జున్ చారి, చక్రపాణి అంజిరెడ్డి,అరవింద్, కోటం రాజు , రమణ మరియు బీజేపీ నాయకులు కార్యకర్తలు భారీ సంఖ్యలో పాల్గొనడం జరిగింది.

## పారిశుద్ధ కార్మికులకు మంకి క్యాప్స్. మాస్కుల వితరణ




**వాస్తవ తెలంగాణ డైలీ న్యూస్:** అఖిల భారతీయ సఫయ్ కాంఘర్ సంఘటన్ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షుడు కరణ్ సింగ్ ఆధ్వర్యంలో న్యూ బోయినపల్లి సర్కిల్ కార్యాలయం పరిధిలో చలిలో విధులు నిర్వహిస్తున్న పారిశుద్ధ కార్మికులకు మంకి క్యాప్స్. మాస్కుల వితరణ జరిగింది. కంటోన్మెంట్ బోర్డు మాజీ ఉపాధ్యక్షులు జంపన ప్రతాప్ ముఖ్య అతిథిగా హాజరై 60 మంది పారిశుద్ధ కార్మికులకు మంకి క్యాప్స్. మాస్కులు బుధవారం పంపిణి చేసారు. ఈ సందర్భంగా జంపన ప్రతాప్ మాట్లాడుతూ చలికాలం లో తెల్లవారుజాము నుండే కాలనీల్లో. బస్తిల్లో. ప్రధాన అంతర్గత రోడ్ల పై చెత్త చెదారం తొలగించేందుకు విధులు నిర్వహిస్తారని వారికి కరణ్ సింగ్ మంకి క్యాప్స్. మాస్కులు వితరణ చేయడం అభినందనియమని అన్నారు. ఈ సందర్భంగా దాఫెధర్ విజయ్ నీ ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమం లో సంఘటన్ తెలంగాణ ఇంచార్జి సి హెచ్. వినోద్ సింగ్. స్థానికులు సాయిబాబా యాదవ్. సత్యనారాయణ. బండి శ్రీను. యాదగిరి. జంపన రవి. సురేష్ తదితరులు పాల్గొన్నారు.

## వికలాంగుల దినోత్సవ కార్యక్రమంలో పాల్గొన్న బొంతు శ్రీదేవి యాదవ్





**కప్రా మండలం వాస్తవ తెలంగాణ న్యూస్/** మేడ్చల్ జిల్లా కాప్రా మండలం చర్లపల్లి డివిజన్ కాప్రా పట్టణ వికలాంగుల సంఘం నిర్వహించిన వికలాంగుల దినోత్సవ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా జీహెచ్ఎంసీ స్టాండింగ్ కమిటీ సభ్యురాలు, చర్లపల్లి డివిజన్ కార్పొరేటర్ బొంతు శ్రీదేవి యాదవ్ హాజరయ్యారు.ఈ సందరరేగా కార్పొరేటర్ శ్రీదేవి యాదవ్ మాట్లాడుతూ.. వికలాంగుల సంక్షేమం కోసం ప్రభుత్వం చేపడుతున్న పథకాలు, సదుపాయాలు ప్రతి ఒక్కరికీ చేరేలా తన వంతు క ృషి చేస్తానని తెలిపారు. వారి సమస్యలు, అవసరాలు తెలుసుకుని, వాటి పరిష్కారానికి తక్షణ చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. సమాజంలో వికలాంగులకు మరింత అవకాశాలు, గౌరవం, ప్రోత్సాహం లభించేలా అందరూ కలిసి ప్రయత్నించాల్సిన అవసరం ఉందని కార్పొరేటర్ పేర్కొన్నారు.

# అయ్యప్ప స్వాముల సైకిల్ యాత్ర నీ ప్రారంభించిన మహేష్ గౌడ్





**కప్రా మండలం వాస్తవ తెలంగాణ న్యూస్/** కప్రా మండలం కమల నగర్ అయ్యప్ప స్వామి దేవాలయం వద్ద చర్లపల్లి డివిజన్ కి చెందిన గురు స్వాములు శబరీకి చేపట్టిన సైకిల్ యాత్ర నీ చర్లపల్లి డివిజన్ బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు నేమూరి మహేష్ గౌడ్ ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో గురు స్వాములు జోగు శ్రీనివాస్, వీరాంజనేయ రెడ్డి, అంజి, ఆంజనేయులు,కనకయ్యచిన్నా పాల్గొన్నారు.

# అభివృద్ధి పనులను పరిశీలించిన కార్పొరేటర్ రజితపరమేశ్వర్ రెడ్డి





**ఉప్పల్ వాస్తవ తెలంగాణ న్యూస్,/** మేడ్చల్ జిల్లా ఉప్పల్ డివిజన్ లో అభివ ృద్ధి పనులు వేగంగా సాగుతున్నాయి. కార్పొరేటర్ రజితపరమేశ్వర్ రెడ్డి పనులను ఎప్పటికప్పుడు పర్యవేక్షిస్తున్నారు. అందులో భాగంగానే బుధవారం పరమేశ్వర్ రెడ్డి ,రజితపర మేశ్వర్ రెడ్డి ఉప్పల్ సౌత్ స్వరూప్ నగర్ లో విస్త ృతంగా పర్యటించారు. సౌత్ స్వరూప్ నగర్ కాలనీలో 98 లక్షలతో జరుగుతున్న స్టామ్ వాటర్ డ్రైన్ అభివ ృద్ధి పనులను డిఈ వెన్నెల గౌడ్ ,ఏఈ రాజ్ కుమార్ తో కలిసి పరిశీలించారు. ఉప్పల్ సౌత్ స్వరూప్ నగర్ లో డ్రైనేజీ సమస్యలు తలెత్తకుండా కొత్త స్ట్రామ్ వాటర్ డ్రైనేజీ నిర్మాణం పనులు జరుగుతున్నాయి. తొందరలోనే సీసీ రోడ్ల పనులు పూర్తి చేస్తామని కార్పొరేటర్ రజిత పరమేశ్వర్ రెడ్డి తెలిపారు. ఈ కార్యక్రమం లోసౌత్ స్వరూప్ నగర్ కాలనీ అధ్యక్షులు గజ్జల వెంకటరెడ్డి ,రమణయ్య,ఉప్పల్ డివిజన్ అధ్యక్షులు బకారం లక్ష్మణ్ ,సీనియర్ కాంగ్రెస్ నాయకులు ఈగ ఆంజనేయులు ,ప్రతాప్ రెడ్డి,సల్లా ప్రభాకర్ రెడ్డి,రామ్ రెడ్డి ,సుంకు శేఖర్ రెడ్డి,మంద మురళి క ృష? రెడ్డి,తుమల్ల రాజేందర్ రెడ్డి,హరీష్ రెడ్డి,నరేష్, సురేందర్రావు ,బసిరెడ్డి ,జాల శీను నారాయణ రావు నంగి శ్రీను వినోద్ హరీష్ రెడ్డి భాష మెకానిక్ యాదగిరి రాజు పప్పుగుత్తుల రాజు మేనేజర్ శీను బ్రహ్మయ్య జగన్నాథ్ పటేల్ క ృష?స్వామి అబ్దుల్ కరీం హుస్సేన్ బి కాజున్ బి తదితరులు పాల్గొన్నారు.

# మల్లాపూర్.రెడ్డి నగర్ కాలనీ లోని శ్రీ దుర్గామాత నవమ వార్షికోత్సవల్లో నెమలి అనిల్ కుమార్.

**కప్రా మండలం వాస్తవ తెలంగాణ న్యూస్/**
మేడ్చల్ జిల్లా కాప్రా మండలం మల్లాపూర్ డివిజన్ కె,ఎల్.రెడ్డి నగర్ కాలనీలోని శ్రీ దుర్గామాత దేవస్థానంలో జరుగుతున్న నవమ వార్షికోత్సవ బ్రహ్మోత్సవాల్లో గ్రేటర్ కాంగ్రెస్ సీనియర్ నాయకులు నెమలి అనిల్ కుమార్ ప్రత్యేక పూజల్లో పాల్గొని అమ్మవారి అశీస్సులు తీసుకుని అనంతరం జరిగిన అన్నదాన కార్యక్రమంలో పాల్గొన్నారు.,కార్యక్రమంలో దేవస్థాన కమిటీ సభ్యులు, కె. ఎల్.రెడ్డి నగర్ కాలనీ వెలేలేరే అసోసియేషన్ సభ్యులు,స్థానిక భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.





# నాగారం లో పూర్తీ బీజేపీ నూతన కార్యవర్గం ఏర్పాటు

**౨- అధ్యక్షులు కొండాబోయినా నాగరాజు యాదవ్**



**కీసర మండలం వాస్తవ తెలంగాణ న్యూస్/**
నాగారం మున్సిపాలిటీ లో బీజేపీ పార్టీ అధ్యక్షుడు కొండబోయినా నాగరాజు యాదవ్ ఆధ్వర్యంలో, మేడ్చల్ జిల్లా రూరల్ అధ్యక్షులు బుద్ధి శ్రీనివాస్ సూచనతో నూతనంగా నాగారం మున్సిపాలిటీ లో పూర్తీ స్థాయిలో బీజేపీ పార్టీ కార్యవర్గాన్ని ఏర్పాటు చేశారు. ఉపాధ్యక్షులు కర్రా వెంకటేశ్వరరావు, వాళ్లల శ్రీనివాస్, తదితరులు, అలాగే కార్యదర్శులుగా జాంగా రెడ్డి, పోతాం శెట్టి వెంకటేశ్వరరావు, తదితరులు, మరియు సెక్రెటరీలు, ఎక్స్యూటివ్ మెంబర్లు గా నియమిస్తూ ఉత్తర్వులు జారి చేశారు. కార్యవర్గం పూర్తీ స్థాయిలో అహర్నిశలు కష్టపడుతూ పార్టీ పటిష్టతకు పని చేయాలని సూచించారు. రాబోయే స్థానిక ఎన్నికల్లో నాగారం లో బీజేపీ జెండా ఎగరవేయాలని కార్యవర్గ సబ్యులకు బుద్ధి శ్రీనివాస్, కొండబోయినా నాగరాజు యాదవ్ సూచనా చేశారు.

# తూప్రాన్ లో ఘనంగా ప్రపంచ వికలాంగుల దినోత్సం : పర్వతి సత్యనారాయణ





**తూప్రాన్ వాస్తవ తెలంగాణ న్యూస్ ప్రతినిధి నవీన్,:**
ప్రపంచ వికలాంగుల దినోత్సవం సందరరేగా తూప్రాన్ మండల విద్యా వనరుల కేంద్రంలోని తూప్రాన్ భవిత కేంద్రం ఆధ్వర్యంలో ప్రత్యేక సమావేశం నిర్వహించరు కార్యక్రమానికి మండల విద్యా అధికారి డాక్టర్ పర్వతి సత్యనారాయణ ముఖ్య అతిథిగా హాజరై ప్రసంగించారు. ఈ సందరరేగా వారు మాట్లాడుతూ ప్రతి మనిషి సమాన గౌరవం, అవకాశాలు, అభివ ృద్ధి హక్కులు పొందే హక్కుదారు. శారీరక, మానసిక, భావోద్వేగ పరంగా ఎలాంటి వైకల్యం ఉన్నా, అది వ్యక్తి ప్రతిభను, సామర్థ్యాలను తగ్గించదు. మన సమాజం, ప్రభుత్వ వ్యవస్థలు, విద్యా సంస్థలు, ఉద్యోగ రంగయిఅన్నీ కలిసి చేర్పు (ఇంక్లూసివ్ సొసైటీ) భావజాలాన్ని బలంగా ముందుకు తీసుకెళ్లాలని పేర్కొన్నారు. వికలాంగుల కోసం అడ్డంకుల్లేని వాతావరణం, సులభ ప్రాప్యత (ఆక్సిస్సిబి లిటీ), అవగాహన%--%ఆమోదం కలయిక ఎంతో అవసరం. వికలాంగుల హక్కులు చట్టాల్లో మాత్రమే కాదుప్రతిఒక్కరి ప్రవర్తనలో, సేవలో, వైఖరిలో ప్రతిఫలించాలి. సమగ్రత (ఇంక్లూషన్) ఒక నినాదం కాదుబీ అది మన సామూహిక బాధ్యత. ప్రతి వికలాంగ శిశువు, యువకుడు తన ప్రతిభను వికసింపజేసుకునేలా సమాన అవకాశాలు కల్పించడం మన సమాజపు నిజమైన పురోగతి. అంతేకాక, వికలాంగుల సంక్షేమం ప్రభుత్వం ఒక్కటే చూసుకోవాల్సిన బాధ్యత కాదుబీ మన కుటుం బాలు, పాఠశాలలు, సమాజం కలిసి ముందుకు రావాలి. అడ్డం కులు తొలగిస్తూ, సహానుభూతిని పెంపొందిస్తూ, ప్రతి ఒక్కరికీ ఆత్మవిశ్వాసం నింపేందుకు తూప్రాన్ మండల విద్యాశాఖ నిరంతరం శ్రమిస్తోంది" అని డా. పర్వతి సత్యనారాయణ తెలిపారు. తదనంతరం పిల్లలకు బహుమతులు ప్రధానం చేశారు ఈ కార్యక్రమంలోరేకులపల్లి రజిత, సమత, భవిత, స్వప్నస్వామి,కన్యాలాల్ తోపాటు తల్లిదండ్రులు పాల్గొన్నారు.

# నూతన డిసిసి అధ్యక్షులు గా వజ్రేష్ యాదవ్ హర్షం వ్యక్తం చేసినా పండాల యాదగిరిగౌడ్



**కీసర మండలం వాస్తవ తెలంగాణ న్యూస్ /** మేడ్చల్ జిల్లా దమ్మాయిగూడ మున్సిపాలిటీ మాజీ కౌన్సిలర్ పండాల అనురాధ యాదగిరిగౌడ్ మాట్లాడుతూ.. కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షుడుగా తోటాకూర వజ్రేష్ యాదవ్ నీ నియమించడం పట్లా కాంగ్రెస్ నాయకులు పండాల యాదగిరిగౌడ్ హర్షం వ్యక్తం చేశారు. మేడ్చల్ జిల్లా కార్యకర్తలకు ,నాయకులకు ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటూ పార్టీ బలోపేతానికి,అహర్నిశలు కష్టపడుతూ, సలహాలు సూచనలు ఇస్తూ,కార్యకర్తలను,నాయకులను సమిష్టిగా ముందుకూ తీసుకోవడం లో వజ్రేష్ యాదవ్ పని తిరు భేష్ అని దమ్మాయిగూడ మున్సిపాలిటీ కాంగ్రెస్ పార్టీ నాయకులు పండాల యాదగిరిగౌడ్ కొనియాడారు.

# సమస్యలు పరిష్కరించక పోతే పోరాటం తీవ్రతరం చేస్తాం

**- చలో హైదరాబాద్ కు రంగారెడ్డి జిల్లా నుండి భారీగా తరలిన జర్నలిస్టులు.**

**- వందాలాదిగా తరలి వచ్చి విజయవంతం చేసిన జర్నలిస్టులకు ధన్యవాదములు.కొంపల్లి శ్రీకాంత్ రెడ్డి, సలీమ్, సత్యనారాయణ.**






**శంకర్పల్లి వాస్తవ తెలంగాణ న్యూస్**
ప్రభుత్వం దిగివచ్చే వరకు ఉద్యమిస్తామని రాష్ట్ర కార్యదర్శి కొంపల్లి శ్రీకాంత్ రెడ్డి, రంగారెడ్డి జిల్లా అధ్యక్షులు ఎండి సలీం పాషా, కార్యదర్శిసత్యనారాయణ లు అన్నారు. జర్నలిస్టుల సమస్యల పరిష్కారం కోరుతూ టియుడబ్ల్యూజే ఆధ్వర్యంలో బుధవారం జరిగిన మహాధర్నా గ్రాండ్ సక్సెస్ అయిందని అన్నారు. జిల్లా వ్యాప్తంగా వందలాది మంది జర్నలిస్టులు హాజరయ్యారు. రంగారెడ్డి జిల్లా నలుమూలల నుండి పెద్ద ఎత్తున జర్నలిస్టులు తరలివచ్చి ప్రభుత్వం వెంటనే తమ సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేశారు. రాష్ట్ర కార్యదర్శి కొంపల్లి శ్రీకాంత్ రెడ్డి జిల్లా అధ్యక్షులు ఎండి సలీమ్ పాషా జిల్లా కార్యదర్శి మేకల సత్యనారాయణ తదితరుల ఆధ్వర్యంలో శేరిలింగంపల్లి, చేవెళ్ల, షాద్ నగర్, ఎల్బీనగర్ మహేశ్వరం, ఇబ్రహీంపట్నం, కల్వకుర్తి నియోజకవర్గాల నుండి పెద్ద ఎత్తున ప్రింట్ మరియు ఎలక్ట్రానిక్ మీడియా జర్నలిస్టులు హాజరయ్యారు. ఈ సందరరేగా వారు మాట్లాడుతూ కొత్త ప్రభుత్వం అని ఇన్నాళ్లు వేచి చూసామని సమస్యలు పరిష్కరించకపోతే పోరుబాటనే ఎంచుకుంటామన్నారు. నూతనంగా జర్నలిస్టులకు అక్రిడేషన్లు, హెల్త్ కార్డులు, ఇళ్ల స్థలాలు ఇవ్వాలని, వ ృత్తి కమిటీలు నియమించాలని చిన్న మధ్యతరగతి పత్రికలకు సంబంధించిన పెండింగ్ బిల్లులను వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేశారు.

**జర్నలిస్టుల నినాదాలతో దద్దరిల్లిన నగరం.**

జర్నలిస్ట్ నినాదాలతో హైదరాబాద్ మహా నగరం దద్దరిల్లింది. సమస్యల పరిష్కారం కోరుతూ టియుడబ్ల్యూజే ఆధ్వర్యంలో చేపట్టిన చలో హైదరాబాద్ పిలుపుకు మంచి స్పందన వచ్చింది. రంగారెడ్డి జిల్లా నుండి పెద్ద ఎత్తున జర్నలిస్టులు నియోజకవర్గాల నుండి భారీ సంఖ్యలో ర్యాలీగా తరలివచ్చారు. జిల్లా తో పాటుగా రాష్ట్ర వ్యాప్తంగా భారీ కార్ల ర్యాలీతో మాసబ్ ట్యాంక్ లోని సమాచార కమిషనర్ కార్యాలయానికి చేరుకున్నారు... ఈ సందర్భంగా పెద్ద ఎత్తున జర్నలిస్టులకు వారు ధన్యవాదములు తెలిపారు. ప్రభుత్వం ఇప్పటికైనా సానుకుల నిర?యం తీసుకుంటుందన్న ఆశభావం వ్యక్తం చేశారు.

# అహ్మద్ గూడ లో ప్రభుత్వ భూముల కబ్జా కీసర మండల ఎమ్మార్వో కి ఫిర్యాదు

**౨- బూడిద ప్రేమ్ కుమార్ గౌడ్ తెలంగాణ రాష్ట్ర యువజన కాంగ్రెస్ నాయకుడు**

కీసర మండలం వాస్తవ తెలంగాణ న్యూస్/



మేడ్చల్ జిల్లా కీసర మండల పరిధిలో అహ్మద్ గూడ లో అక్రమంగా వైన్స్ నిర్మించారు. అని ప్రేమ కుమార్ గౌడ్ పిర్యాదు చేశారు. ఇట్టి ఫిర్యాదు పై విచారణ జరిపి చర్యలు తీసుకోవాల్సిందిగా బూడిద ప్రేమ్ కుమార్ గౌడ్ కోరారు. అహమ్మద్ గూడా సర్వేనెంబర్ 89 ,అసైన్మెంట్ భూముల్లో కొత్తగా వైన్స్ షాపు ఏర్పాటు చేశారు. రెవెన్యూ అధికారులు పిఓటి కింద జప్తు చేసినా అందులో వైన్స్ లు ఎలా వెలిశాయి. ఎక్సైజ్ డిపార్ట్మెంట్ ఇలా వైన్స్ లు కేటాయించడం పై అనేక అనుమానాలు ఉన్నాయి.? 18 గుంటల ప్రభుత్వ భూమిప్రభుత్వం స్వాధీనం చేసుకున్న తర్వాత అందులో వైన్స్ ఏర్పడడం ఇది అధికారుల నిర్లక్ష్యం అని ప్రేమ కుమార్ హసాహనం వ్యక్తం చేశారు. ఈ నిర్మాణం పై ప్రేమ కుమార్ గౌడ్ కీసర తాసిల్దార్ మరియు జిల్లా కలెక్టర్లకు అనేక ఫిర్యాదులు చేశారు. ఇలా ఫిర్యాదు చేసినా పట్టించుకోవడం లేదు. వారికి రాజకీయ అండదండలు ఉన్నాయనే,. అధికారులు చర్యలకు తీసుకోవడానికి జంకుతున్నారు అనే అనుమానాలు కలుగుతున్నాయి. కోట్లాది రూపాయల విలువైన భూమి కబ్జా చేసిన నిమ్మకు నీరు ఎత్తినట్టు ప్రభుత్వ అధికారులు ఉంటున్నారు. ఇకనైన చట్టపరమైన చర్యలు తీసుకోవాలని కీసర మండల తాసిల్దార్ కార్యాలయంలో ఫిర్యాదు చేయడం జరిగింది. అహ్మద్ గూడ గ్రామ వాసులు సర్వేనెంబర్ 89 సుమారు రెండు ఎకరాల 30 గుంటల భూమి గతంలో ఈ భూమి నీ అసైన్మెంట్ పిఓపి కింద జప్తు చేసుకున్నప్పటికీ ప్రభుత్వ రెవెన్యూ అధికారులు అక్రమ నిర్మాణాలపై ఎలాంటి చర్యలు తీసుకోకపోవడంపై అనేక అనుమానాలు కలుగుతున్నాయి. ప్రభుత్వం జప్తు చేసుకున్న భూమిలో వైన్ షాపుకు ఎలా కేటాయించారు. ఈ కబ్జాల వెనుక రాజకీయ నాయకుల అండదండలు ఉన్నాయనే అధికారులు చర్యలకు జంకుతున్నారు. అని అనుమానాలు కలుగుతున్నాయి అని ప్రేమ కుమార్ గౌడ్ తెలిపారు. మేడ్చల్ జిల్లా ఆప్కారి శాఖ ప్రభుత్వ భూమి లో వైన్స్ షాపుకు ఎలా టెండర్ కేటాయిస్తారని ప్రజలకు అనేక అనుమానాలు కలుగుతున్నాయి. మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా కలెక్టర్ సర్వేనెంబర్ 89 కు సంబంధించిన ప్రభుత్వ భూమిలో అక్రమంగా వెలిసిన వైన్స్ టెండర్లను రద్దుచేసి అట్టి అక్రమ నిర్మాణాలను కూల్చివేయాలని ప్రజలు కోరుతున్నారు.

# ఆశీర్వదించండి అభివృద్ధి చేసి చూపిస్తా

**- మాసాని గూడ సర్పంచ్ అభ్యర్థి సంజీ మనీలా సత్తయ్య**

శంకర్పల్లి వాస్తవ తెలంగాణ న్యూస్



గ్రామ ప్రజల ఆశీర్వదిస్తే మాసాని గూడ గ్రామాన్ని ఆదర్శ గ్రామంగా తీర్చిదిద్దుతానని సర్పంచ్ అభ్యర్థి సంజీ మనీలా సత్తయ్య అన్నారు. మండల పరిధిలోని మాసానిగూడ గ్రామానికి చెందిన సంజీ మనీలా సత్తయ్య ప్రచారాన్ని ముమ్మరం చేసారు. ఈ సందరరేగా మనీలా సత్తయ్య మాట్లాడుతూ గ్రామపంచాయతీ అభివృద్ధికి కృషి చేస్తానని అన్నారు. దేశానికి పట్టుకొమ్మలు గ్రామాలు.. గ్రామ పంచాయతీ అభివృద్ధి ధ్యేయంగా గ్రామం కోసం మీ సేవకుడిగా పని చేస్తానని పారదర్శక పాలన సమాన అభివృద్ధిగా పని చేస్తానని అన్నారు. ప్రజలతో కలిసి గ్రామ అభివృద్ధి కోసం నిరంతరం శ్రమిస్తానని ప్రతి కుటుంబానికి మేలు చేసేలా గ్రామంలోనే ఉంటూ ప్రజల సంక్షేమమే ధ్యేయంగా పని చేస్తానన్నారు గ్రామ అభివృద్ధికి కట్టుబడి ఉంటానని మీ ఆశీర్వాదమే నా గెలుపుకు లక్ష్యమని అన్నారు. సర్పంచ్ గా నన్ను గెలిపించి ఆశీర్వదించండి గ్రామ అభివృద్యే లక్ష్యంగా పని చేస్తానని తెలిపారు. గ్రామంలోని ప్రతి సమస్యపై అవగాహన ఉన్న నాయకునిగా ఆశీర్వదిస్తే అభివృద్ధి చేస్తానని, గ్రామంలో విభజించి పాలనను అంతమందించి... గ్రామ ప్రజల సమిష్టి కృషితో గ్రామ అభివృద్ధికి ప్రణాళికలు రూపొందించి గ్రామస్తుల సహాయంతో, గ్రామపంచాయతీ అభివృద్ధిని చేస్తానని అన్నారు. గ్రామాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేసి చూపిస్తానని ఆయన అన్నారు. గ్రామంలో అభివృద్ధి కార్యక్రమాలు ఆదర్శవంతమైన పాలన, మహిళా సాధికారతే లక్ష్యంగా ముందుకు తీసుకు వెళ్తానని అన్నారు. ప్రజలు ఆశీర్వదించి సర్పంచిగా గెలిపించే అవకాశం ఇస్తే గ్రామాన్ని అభివృద్ధి పథంలో ముందుకు తీ సుకెళ్తానని తెలిపారు.

# జాతీయ, అంతర్జాతీయ సదస్సులలో విశిష్ట వక్తగా గీతం అధ్యాపకురాలు ప్రొఫెసర్ ప్రీతి







పటాన్చెరు,వాస్తవ తెలంగాణ న్యూస్:

హైదరాబాదులోని గీతం స్కూల్ ఆఫ్ టెక్నాలజీ, సీఎస్ఈ విభాగం ప్రొఫెసర్ ప్రీతి అంబరీష్ పర్వేకర్ పలు జాతీయ, అంతర్జాతీయ సదస్సులలో విశిష్ట వక్తగా పాల్గొని, తన నైపుణ్యాలను ఇతరులతో పంచుకుంటున్నట్టు బుధవారం విడుదల చేసిన ప్రకటనలో వెల్లడించారు. భువనేశ్వర్ ఇంజనీరింగ్ కళాశాల ఈనెల 1-2 తేదీలలో డేటా ఇంజనీరింగ్, కమ్యూనికేషన్ టెక్నాలజీపై నిర్వహించిన అంతర్జాతీయ సదస్సులో ఆమె విశిష్ట వక్తగా పాల్గొన్నట్టు తెలిపారు. అందులో ఆమె ఐవోటీ, సెన్సార్ టెక్నాలజీలపై అంతర్దృష్టితో కూడిన ప్రసంగం చేయడమే గాక, అత్యాధునిక దృక్పథాలు, వాస్తవ ప్రపంచ వినియోగాలను పరిచయం చేసినట్టు పేర్కొన్నారు. ఇది ఆయా ప్రతినిధుల ప్రశంసలను అందుకోవడమే గాక, విశిష్ట అతిథులు కేఐఐటీ రీసెర్చ్ డీన్ ప్రొఫెసర్ గణపతి పాండా, బీసీయూటీ ఉప కులపతి ప్రొఫెసర్ ఎ.రత్, ఎస్ఓఏ విశ్వవిద్యాలయ అదనపు ఉప కులపతి ప్రొఫెసర్ పి.కె.పాత్ర, ఐఎంఐటీ ప్రిన్సిపల్ సైంటిస్ట్ దేబీప్రసాద్ దాస్ వంటి ప్రముఖులు ఆమెను సత్కరించినట్టు తెలియజేశారు. దీనికి ముందు, ఇండోర్ లోని శ్రీ వైష?వి విద్యాపీఠ్ విశ్వవిద్యాలయ సహకారంతో భారతీయ విశ్వవిద్యాలయాల సంఘం (ఏఐయూ)లోని విద్యా, పరిపాలనాభివృద్ధి కేంద్రం (ఏఏడీసీ) నిర్వహించిన అధ్యాపక వికాస కార్యక్రమం (ఎఫ్ డీపీ)లో కూడా ప్రొఫెసర్ పర్వేకర్ విశిష్ట వక్తగా పాల్గొన్నట్టు తెలిపారు. పరిశోధనను సాధికారపరచడం: ప్రభావవంతమైన పరిశోధన అభివృద్ధికి సాధనాలు, సాంకేతికలు అనే ఇతివృత్తంతో ఈ ఎఫ్ డీపీ సాగిందన్నారు. పరిశోధన నీతి, కాపీరైట్ సాధనాలు, ఉత్తమ పద్ధతులపై ప్రభావవంతమైన సెషన్ ను పర్వేకర్ నిర్వహించి, విద్యా పరిశోధనలో సమగ్రత, నాణ్యత యొక్క ప్రాముఖ్యతను వివరించినట్టు తెలియజేశారు. విశ్వవిద్యాలయం తరఫున పలు వేదికలలో ప్రొఫెసర్ పర్వేకర్ ప్రాతినిధ్యం వహిస్తున్నందుకు పలువురు గీతం ఉన్నతాధికారులు హర్షం వెలిబుచ్చారు.

# కొండెక్కుతున్న కోడి ధర - పంచాయతీ పోరుతో పెరిగిన డిమాండ్



తెలంగాణలోని పల్లెల్లో పంచాయతీ ఎన్నికల సందడి జోరందుకుంది. బుధవారం మొదటి విడత నామపత్రాల ఉపసంహరణ గడువు 3 గంటలతో ముగుస్తోంది. బరిలో ఎవరుంటారు. ఎవరు వైదొలగుతారో సాయంత్రం వరకు తేలనుంది. ఇక ఫైనల్?గా బరిలో నిలిచే అభ్యర్థుల ప్రచారం ఊపందుకోనుంది. రాష్ట్ర వ్యాప్తంగా తొలి విడతలో 4236 గ్రామ పంచాయతీలకు ఎన్నికలు జరగనున్నాయి. ఓటర్లతో పాటు ప్రచారంలో పాల్గొనే వారికి మద్యం, మాంసాహారం అభ్యర్థులు రోజూ పెట్టాల్సి ఉంటుంది. ఈ నేపథ్యంలో చికెన్? వ్యాపారులు ఉన్నట్టుండి మెల్లగా ధర పెంచేశారు. కిలో చికెన్ రూ. 240 : ఎన్నికల ప్రక్రియకు ముందు గ్రామాల్లో కిలో చికెన్ రూ.200 నుంచి రూ.220 వరకు ఉండేది. గత నాలుగైదు రోజులుగా రూ.240 వరకు పెరిగింది. అక్కడే చికెన్ వండిస్తే రూ.330 వరకు తీసుకుంటున్నారు. రోజూ ఎంత మంది ఓటర్లకు, ఎంత పంపిణీ చేయాలో ఎన్నికలో నిల్చునే అభ్యర్థులు లెక్కలేసుకుంటున్నారు. ఈ మేరకు మాంసం వ్యాపారులతో ముందస్తుగానే మాట్లాడుకుంటున్నారు. ఖర్చు కోట్లలోనే : గ్రామాల్లో ఒక్కో కుటుంబానికి అరకిలో చికెన్, కూల్? డ్రింక్స్ అందించేందుకు అభ్యర్థులు ఏర్పాట్లు చేసుకుంటున్నారు. రాష్ట్ర వ్యాప్తంగా తొలి విడతలో ఎన్నికలు జరగనున్న పంచాయతీల్లో వేల సంఖ్యలో చికెన్ దుకాణాలు ఉన్నాయి. ఆయా గ్రామాల్లో ఓటర్ల సంఖ్యను చూసి వచ్చే 8 రోజుల్లో రోజుకు ఒక్కో దుకాణంలో 100 నుంచి 400 కిలోల చికెన్? విక్రయించనున్నారు. రాష్ట్రంలో ఇలా అభ్యర్థులు రోజూ మాంసం ఖర్చులే రూ.3.50 కోట్లు భరించాల్సి ఉంటుంది. 8 రోజుల్లో రూ.25 కోట్ల నుంచి రూ.30 కోట్ల వరకు కేవలం చికెన్ పైనే వ్యయం చేయనున్నారు.'చికెన్?కు డిమాండ్ పెరుగుతోంది. తొలి విడత పోరు జరుగుతున్నందున మా మండలంలో రోజు వారి ఆర్డర్లు పెరిగాయి. ముఖ్యంగా అభ్యర్థుల అనుచరులు బల్క్ ఆర్డర్లు చెబుతున్నారు. డిమాండ్ ఒక్కసారిగా పెరగడంతో ధర పెరిగింది. రాబోయే రోజుల్లో ధర మరింత పెరగడం ఖాయం' అని చికెన్ షాపుల నిర్వాహకులు చెబుతున్నారు. అన్నింటికి లెక్క చెప్పాల్సిందే : ఎన్నికల్లో ప్రచారానికి అభ్యర్థులు ఇబ్బడిముబ్బడిగా ఖర్చు చేయడానికి వీలులేదు. ఎన్నికల సంఘం నిర?యించిన మేరకు మాత్రమే వినియోగిస్తే ఎలాంటి సమస్య ఉండదు. ఒకవేళ నిబంధనలు అతిక్రమిస్తే అధికారులు చర్యలు తీసుకుంటారు. ఎన్నికల్లో పోటీ చేస్తున్న అభ్యర్థులు ఖర్చు చేస్తున్న విషయాన్ని వ్యయ పరిశీలకులు గమనిస్తూనే ఉంటారు. ప్రచారంలో జెండాలు కనిపించినా వాటిని కూడా లెక్కలు వేస్తారు. అందువల్లే పోటీ చేస్తున్న అభ్యర్థులు ఖర్చుల విషయంలో జాగ్రత్తగా ఉండాల్సిన అవసరం ఉంది.

# ఎవరికి మద్దతిద్దాం ఎలా గెలిపించుకుందాం - పల్లెపోరుపై ప్రధాన పార్టీల ఫోకస్



హైదరాబాద్: రాష్ట్రంలోని పంచాయతీ ఎన్నికలను మూడు ప్రధాన పార్టీలు ప్రతిష్టాత్మకంగా తీసుకుంటున్నాయి. పేరుకే పార్టీ రహిత ఎన్నికలైనప్పటికీ మూడు ప్రధాన పార్టీలు ప్రత్యేక దృష్టి సారిస్తున్నాయి. మరీ ముఖ్యంగా తమ పట్టును నిలుపుకొనేందుకు ఎంపీలు, ఎమ్మెల్యేలు, ఆయా పార్టీల జిల్లాల అధ్యక్షులు, నియోజకవర్గాల ఇన్?ఛార్జులు సవాలుగా స్వీకరిస్తున్నారు. మొదటి దశలో 4,236 గ్రామాల్లో నామినేషన్ల ప్రక్రియ మొదలవడంతో అప్రమత్తమయ్యారు. నామినేషన్ల సమర్పణకు శనివారం చివరిరోజు అవడంతో అభ్యర్థుల ఎంపికపై కసరత్తు చేస్తున్నారు. ఎలాంటి చిక్కులు, అసమ్మతి లేని చోట నామినేషన్లు వేయాలని ఆశావహులకు సంకేతాలిచ్చారు. ఔననలేక-కాదనలేక పార్టీలు! : పార్టీ జెండా మోసి, తమ గెలుపు కోసం కృషి చేసిన, ఆరాటపడిన ద్వితీయ శ్రేణి నాయకుల్లో ఎవరిని కాదనాలో, ఎవరిని వద్దనాలో తెలియక ముఖ్య నేతలు తలలు పట్టుకుంటున్నారు. ముఖ్యంగా ఈ పోటీకి ఎక్కువ మంది ఉత్సాహం చూపిస్తున్న చోట ఒకరికి మద్దతిస్తే ఇంకొకరు అలకబూనుతారని ఆందోళన చెందుతున్నారు. అలాగే పోటీకి ఆర్థికంగా ఖర్చులు భరించేవారిని ఎంపిక చేస్తే పార్టీనే నమ్ముకుని ఇన్నాళ్లు కష్టపడిన తాము గుర్తుకు రాలేదా అనే ప్రశ్నలు ఎదుర్కొనే అవకాశముంది. ఒకవేళ కార్యకర్తల వైపే మొగ్గు చూపితే అక్కడ ప్రత్యర్థులు దండిగా ఖర్చు చేస్తే తాము మద్దతిచ్చిన అభ్యర్థి విజయం కష్టమేమోననే సంశయం నేతలను వెంటాడుతోంది. ఇన్ని ప్రశ్నలతో వారు ఎటూ తేల్చుకోలేక నామినేషన్ల తర్వాతే బలమైన అభ్యర్థిని ఎంపిక చేసుకోవాలని ఎమ్మెల్యేలు, ఇతర ప్రజాప్రతినిధులు, ముఖ్య నాయకులు నిర?యించుకుంటున్నారు. అదే సమయంలో క్షేత్రస్థాయిలో ఏ వ్యూహంతో ప్రచారం చేస్తే ప్రజల మద్దతును కూడగట్టొచ్చనే విషయమై పార్టీల మండలాధ్యక్షుడు, ముఖ్య నాయకులతో సమాలోచన చేస్తున్నారు. మండలాల వారీగా ముఖ్య నాయకులతో రహస్య సమీక్షలు నిర్వహిస్తున్నారు. మొత్తంగా పల్లె రాజకీయాల్ని మూడు పార్టీలూ ఈసారి మరింత రసవత్తరంగా మారుస్తున్నాయి. "పంచాయతీ ఎన్నికలను ఆషామాషీగా తీసుకోవద్దు. పరిస్థితి ఏదైనా కూర్చుని మాట్లాడుకోండి. ఎట్టి పరిస్థితిల్లో మీలో మీరు కొట్లాడుకోవద్దు. ఎవరిని నిల్చోబెడితే గెలుస్తామనే విషయమై మీరే నిర?యం తీసుకోండి. నా గెలుపు కోసం పాటుపడిన మీరంతా నాకు ముఖ్యమే. ఏదేమైనా ఈసారి మన మద్దతుతోనే మీ ఊళ్లో సర్పంచి గెలవాలి." - ఉమ్మడి నల్గొండ జిల్లాలో నేతలకు కాంగ్రెస్ ఎమ్మెల్యే దిశానిర్దేశంఒక్కరే నామినేషన్? వేయండి - మన పార్టీనే గెలుస్తుంది : ఐదు సంవత్సరాల క్రితం మనమే ఎక్కువ స్థానాల్లో గెలిచామంటూ బీఆర్?ఎస్? ఎమ్మెల్యే జిల్లాలో పలువురు కార్యకర్తలకు సూచనలు ఇచ్చారు. 'మన సర్పంచులకు ఊళ్లలో పట్టుంది. అందుకే కొన్నిచోట్ల సిటింగ్?లను, మరికొన్నిచోట్ల కొత్త వాళ్లను పోటీలో నిలుపుదాం. అసమ్మతి సెగ లేకుండా ఒక ఊరి నుంచి ఒక్కరే నామినేషన్? వేయండి. కచ్చితంగా మన పార్టీ సహకారంతోనే ఎక్కువ మంది విజయం సాధించాలని' ఉమ్మడి మెదక్ జిల్లాలో కార్యకర్తలకు బీఆర్?ఎస్? ఎమ్మెల్యే సూచించారు.

"ప్రస్తుతం పల్లెల్లో ఏవైనా పనులు జరుగుతున్నాయంటే అవి కేంద్రం చొరవతోనే. ఇన్నాళ్లూ పంచాయతీ ఎన్నికలు పెట్టకపోవడంతోనే కేంద్రం నుంచి నిధులు రాలేదన్న విషయంపై గ్రామాల్లో ప్రచారం చేయాలి. మోదీ ప్రభుత్వం చేస్తున్న కృషిని గ్రామాల వారీగా పక్కాగా వివరిస్తూ మనం మద్దతిచ్చే వారిని గెలిపించాలి." - ఉమ్మడి కరీంనగర్ జిల్లాలో శ్రేణులకు బీజేపీ ఎంపీ దిశానిర్దేశం

# కొత్తగా కరెంట్ కనెక్షన్ తీసుకునేవారికి అలర్ట్ - భారీగా పెరగనున్న డిపాజిట్ ఛార్జీలు!

:



హైదరాబాద్: కరెంట్? కనెక్షన్?ను కొత్తగా తీసుకునే వారు, విద్యుత్ లైన్ ఛార్జీల కింద ఇంతవరకు చెల్లిస్తున్న డిపాజిట్లను రాష్ట్ర విద్యుత్ పంపిణీ సంస్థ(డిస్కం)లు సవరించాయి. వాటి స్థానంలో కొత్తగా సరిచేసిన డిపాజిట్ల వివరాల జాబితాను రాష్ట్ర విద్యుత్ నియంత్రణ మండలి(ఈఆర్?సీ)కి ప్రతిపాదించాయి. అందులో, ఇప్పుడు కొత్తగా కరెంట్ కనెక్షన్ కావాలనుకునేవారు కనీస కాంట్రాక్ట్? లోడ్? సామర్థ్యం అనుగుణంగా డిపాజిట్లను చెల్లించాలని డిస్కంలు స్పష్టం చేశాయి. దీని ప్రకారం, ఇకపై బహుళ అంతస్తుల భవనాలు, అపార్ట్మెంట్ల కామన వినియోగం కింద తీసుకునే విద్యుత్ కనెక్షన్ లోడ్ ఆధారంగా సర్వీస్ లైన్ ఛార్జీలను, అధికారులు వసూలు చేయనున్నారు. ఇకపై కిలోవాట్కు ఎంతంటే : సవరించిన డిపాజిట్ ఛార్జీల ప్రకారం, ఇకపై కొత్తగా కరెంట్? కనెక్షన్? అవసరమైన వారు, కనీస కాంట్రాక్ట్ లోడ్ ఒక కిలో వాట్లోపు సామర్థ్యం వరకు కావాలనుకున్నట్లయితే, రూ.500 డిపాజిట్ ఛార్జీని చెల్లించాలి. ఒక కిలోవాట్ నుంచి 5కిలోవాట్?ల వరకు అంటే 2,3,4,5 కిలోవాట్?ల దాకా, ప్రతి కిలోవాట్?కు రూ.600 కట్టాల్సి ఉంటుంది. ఇక రెండో విభాగంగా 5కిలోవాట్?ల నుంచి 20 కిలోవాట్?ల సామర్థ్యం వరకు ప్రతి కిలోవాట్?కు రూ.1,000తో పాటు, అదనంగా 2,900 ఫీజును చెల్లించాలి. అయితే, వ్యవసాయానికి అవసరమైన విద్యుత్ కనెక్షన్కు ఒక కిలోవాట్కు డిపాజిట్ను రూ.వెయ్యిగా చెల్లించాలని సంస్థలు పేర్కొన్నాయి. ఈ కేటగిరీల్లో ఇలా : కరెంట్ వినియోగ సామర్థ్యాన్ని అనుసరించి వివిధ కేటగిరీలుగా విభజిస్తారు. అందులో దాదాపుగా ఇళ్లకు సంబంధించిన విద్యుత్?ను కేటగిరీ-1 గా పరిగణించి, దాని ప్రకారంగానే, విద్యుత్ డిపాజిట్లు, ఛార్జీలు వసూలు చేస్తారు. వాణిజ్య అవసరాలు, విద్యుత్? దీపాలు, మంచినీటి పథకాలు వరుసగా లోటెన్షన్? (ఎల్?టీ)-2,4,7 కేటగిరీలుగా ఉన్నాయి. వీటికి సంబంధించిన విద్యుత్ కనెక్షన్లకు ఇక మీదట 20 కిలోవాట్?ల వరకు, ప్రతి కిలోవాట్?కు రూ.1,200తో పాటు, రూ.1,000 ఫీజును కూడా చెల్లించాల్సి ఉంటుంది. ఈవీల ఛార్జింగ్? స్టేషన్లకైతే : విద్యుత్? వాహనాల ఛార్జింగ్? స్టేషన్లకు కొత్తగా, ఒక్కో కిలోవాట్?కు రూ.1,200గా, అలా 19కిలోవాట్?ల వరకు చెల్లించాలి. దీనికి రూ.1,000 ఫీజు అదనం. ఒకవేళ ఆ పరిమితి దాటినా, అంటే 20 నుంచి 150కిలోవాట్?ల వరకు ప్రతి కిలోవాట్?కు రూ.10,000 చొప్పున చెల్లించాల్సి ఉంటుంది. అలాగే, కేటగిరీ-3లోని పరిశ్రమల విద్యుత్ కనెక్షన్?కు 20కిలోవాట్?ల వరకు, ఒక్కో కిలోవాట్?కు రూ.4,000 గా సంస్థలు పేర్కొన్నాయి. ఆ పరిమితి దాటితే, ఒక్కో వాట్?కు రూ.10,000 చొప్పున చెల్లించాలి. అభ్యంతరాలుంటే ఈ గడువులోగా : సవరించిన డిపాజిట్ ఛార్జీలకు సంబంధించి ప్రజలు తమ అభిప్రాయాలు, సూచనలు తెలిపేందుకు విద్యుత్? నియంత్రణ మండలి ఈ నెల 9వ తేదీ వరకు అవకాశమిచ్చింది. ఈఆర్?సీ వెబ్?సైట్?లో సంస్థల ప్రతిపాదనలపై, ప్రజలకు అభ్యంతరాలుంటే వ్యక్తం చేయవచ్చని ఈఆర్?సీ తెలిపింది. అయితే, ఇటీవలే ఆగష్టులో విద్యుత్? కనెక్షన్ల కనీస లోడ్?ను టీఎస్ఎస్??పీడీసీఎల్? గణనీయంగా పెంచిన విషయం తెలిసిందే. అపార్ట్?మెంట్లు, ఆకాశహర్మ్యాల్లో నివసించే వారి సింగిల్ బెడ్రూమ్ ఫ్లాట్లకు 2కిలోవాట్?లు, డబుల్? బెడ్రూమ్? అయితే 5కిలోవాట్?లుగా, గదుల ఆధారంగా లెక్కగట్టింది.

# సర్పంచ్ పదవి ఎస్టీకి రిజర్వ్ చేసిన అధికారులు




**నల్గొండ జిల్లా :** అనుమల మండలం పేరూరులో పంచాయతీ ఎన్నికలను బహిష్కరించారు. తమ గ్రామంలో సర్పంచ్ పదవిని ఎస్టీకి రిజర్వ్ చేయడానికి నిరసనగా గ్రామస్తులు ఈ నిర్ణయం తీసుకున్నారు. పేరూరు గ్రామంలో ఒక్క ఓటరు కూడా ఎస్టీ లేరు. అయినప్పటికీ ఆ ఊరి సర్పంచ్ పదవిని ఎస్టీకి రిజర్వ్ చేశారు. దీనిపై ఆగ్రహం వ్యక్తం చేసిన గ్రామస్తులు సర్పంచ్ ఎన్నికలను బహిష్కరించారు. సర్పంచ్‌తో పాటు వార్డు మెంబర్లు కూడా నామినేషన్లను బహిష్కరించారు. రిజర్వేషన్లు మార్చి తమకు న్యాయం చేయాలని డిమాండ్ చేశారు.

# దివ్యాంగుల సమస్యల పరిష్కారానికి వారి వెంట నడుస్తాం



**హైదరాబాద్, డిసెంబర్ 03:** అంతర్జాతీయ దివ్యాంగుల దినోత్సవం సందర్భంగా ప్రతి ఒక్కరికీ సమాన అవకాశాలు కల్పించే సమాజాన్ని నిర్మించేందుకు మనందరం ప్రతినబూనుదామని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ పిలుపునిచ్చారు. నాడు కేసీఆర్ ప్రభుత్వంలో దివ్యాంగులు ఆత్మగౌరవంతో బతికేలా వారి అభ్యున్నతి కోసం అనేక పథకాలను తీసుకొచ్చామని గుర్తుచేశారు. కేసీఆర్ ఆనాడు మానవత్వంతో కూడిన పరిపాలన అందించారని కేటీఆర్ తెలిపారు. దివ్యాంగులకు అత్యధికంగా రూ.4016 పెన్షన్ ఇవ్వడం ద్వారా బీఆర్ఎస్ 10 సంవత్సరాల పాలనలో ఒక ఆసరా పెన్షన్ ద్వారానే దాదాపు రూ. 10 వేల కోట్లు అందించామని పేర్కొన్నారు. ప్రభుత్వ ఉద్యోగాలలో 3% నుంచి 4% శాతం రిజర్వేషన్ కల్పించే నిర్ణయం తీసుకున్నామని చెప్పారు. దివ్యాంగుల కార్పొరేషన్ ద్వారా అనేకమందికి సహాయ ఉపకరణాలు ఉచితంగా అందించామన్నారు. కానీ, అధికారం కోసం దివ్యాంగులకు రూ.6 వేల ఫించను, ఆర్టీసీలో ఉచిత బస్సు ప్రయాణం, బాక్‌లాగ్ ఉద్యోగాల భర్తీ లాంటివి ఆశ చూపి రెండేళ్లు అవుతున్నా దానిని అమలు చేయకపోవడం కాంగ్రెస్ ప్రభుత్వ నిర్లక్ష్యానికి నిదర్శనమని విమర్శించారు.

# ఎందుకు సీఎం రేవంత్ రెడ్డి మాటల్ని వక్రీకరిస్తున్నారు



**ఢిల్లీ, డిసెంబర్ 3:** హైదరాబాద్‌లో నిన్న జరిగిన డీసీసీ నూతన అధ్యక్షుల సమావేశంలో సీఎం రేవంత్ రెడ్డి మాట్లాడిన మాటల్ని ఎందుకు వక్రీకరిస్తున్నారని భువనగిరి ఎంపీ చామల కిరణ్ కుమార్ రెడ్డి నిలదీశారు. బీజేపీ, బీఆర్ఎస్ పార్టీలు ప్రతీ విషయాన్నీ రాజకీయం చేసి పబ్బం గడుపుకోవాలని చూస్తున్నాయని ఆయన మండిపడ్డారు. హిందువుల్లో అనేక మంది దేవుళ్ళు, దేవతలు ఉన్నారని రేవంత్ రెడ్డి చెప్పారు.. కులాన్ని, మతాన్ని ఇబ్బంది పెట్టే విధంగా సీఎం రేవంత్ రెడ్డి మాట్లాడలేదని ఎంపీ స్పష్టం చేశారు. దీన్ని బీజేపీ,బీఆర్ఎస్ రెండు పార్టీలు కలిసి రాజకీయం చేస్తున్నాయని విమర్శించారు.'తెలంగాణ ప్రజలను తప్పుదోవ పట్టించే విధంగా బీజేపీ, బీఆర్ఎస్ ప్రయత్నాలు చేస్తున్నాయి.. 2023 అసెంబ్లీ ఎన్నికల తర్వాత బీఆర్ఎస్ అన్ని ఎన్నికల్లో ఓడిపోయింది. జూబ్లీహిల్స్ ఉపఎన్నికల్లో బీజేపీకి డిపాజిట్ దక్కలేదు. రేవంత్ రెడ్డి స్థాయిని తగ్గించి తెలంగాణ ప్రజల మనసుల్లో నెగిటివ్ అభిప్రాయాన్ని క్రియేట్ చేయాలని బీజేపీ, బీఆర్ఎస్ ప్రయత్నిస్తున్నాయని.. కాని తెలంగాణ ప్రజలకు వాస్తవాలు తెలుసునని చామల అన్నారు.సీఎం రేవంత్ రెడ్డి తెలంగాణ రైజింగ్ 2047 పేరుతో కార్యక్రమాలు చేస్తున్నారు.. మెస్సి లాంటి అంతర్జాతీయ ఫుట్ బాల్ క్రీడాకారుడిని తీసుకువచ్చి హైదరాబాద్ లో ఫుట్ బాల్ మ్యాచ్ ఆడిస్తున్నారని.. ఇదంతా హైదరాబాద్ కీర్తిని ఇనుమడింపచేస్తుందని ఎంపీ చెప్పుకొచ్చారు.

# ప్రాథమిక స్థాయి విద్య పిల్లల భవిష్యత్‌కు మొదటి అడుగు



**నీలగిరి, డిసెంబర్ 03 :** ప్రాథమిక స్థాయి విద్య పిల్లల భవిష్యత్‌కు మొదటి అడుగు అని నల్లగొండ జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి అన్నారు. బుధవారం ఆమె త్రిపురారం మండల కేంద్రంలో మినీ గురుకుల గిరిజన బాలికల పాఠశాలను ఆకస్మిక తనిఖీ చేశారు. విద్యార్థుల తరగతి గదులు, మధ్యాహ్న భోజనం, హాస్టల్ సౌకర్యాలు పరిశీలించారు. బాలికలకు అందిస్తున్న సేవలపై ఉపాధ్యాయులతో చర్చించారు. స్కూల్ బిల్డింగ్‌ను రెండు నెలల్లో పూర్తి చేయాలని సూచించారు. బాలికల తరగతి గదిలోకి వెళ్లి విద్యార్థినిలతో మాట్లాడుతూ వారి పేర్లు, ఇష్టమైన విషయాలను అడిగారు. బాలికలతో మాట్లాడి వారికి నచ్చిన సబ్జెక్టుల్లో ప్రశ్నలు అడిగి జవాబులు రాబట్టి వారికి చాక్లెట్స్ పంపిణీ చేశారు. విద్యార్థులకు చదువు, ఆటలు, ఆరోగ్యం, పరిశుభ్రత, క్రమశిక్షణ అంశాలను తెలియజేశారు. బాగా చదివి తల్లిదండ్రులు, టీచర్లకు మంచి పేరు తేవాలని చెప్పారు. ఆడబిడ్డ చదువు ఇంటికి వెలుగని, బాలికలకు ప్రేమ, శ్రద్ధతో నాణ్యమైన విద్య అందించాలన్నారు. పిల్లల్లో పఠన, లేఖన నైపుణ్యాల అభివ ృద్ధిపై ప్రత్యేక ద ృష్టి పెట్టాలని సూచించారు. పాఠశాలకు అవసరమైన చిన్నపాటి మరమ్మతులను, సదుపాయలపై తక్షణ చర్యలు తీసుకోవాలని హెచ్ఎంను ఆదేశించారు. కలెక్టర్ ఎంపీడీఓ విజయలక్ష్మి, ఎంఈఓ రవికుమార్, ప్రిన్సిపాల్ భారతి ఉన్నారు.

# రాష్ట్ర బీజేపీ కార్యాలయం వద్ద ఉద్రిక్తత గాంధీ భవన్ వద్ద మోహరించిన పోలీసులు




**హైదరాబాద్, డిసెంబర్ 03:** నాంపల్లిలోని తెలంగాణ రాష్ట్ర బీజేపీ కార్యాలయం వద్ద ఉద్రిక్తత నెలకొంది. దేవుళ్లపై సీఎం రేవంత్ రెడ్డి వ్యాఖ్యలపై బీజేపీ శ్రేణులు నిరసన చేపట్టాయి. నాంపల్లిలోని పీసీసీ కార్యాలయాన్ని ముట్టడించేందుకు ర్యాలీగా బయలుదేరిన బీజేపీ నేతలను పోలీసులు అడ్డుకున్నారు. దీంతో బీజేపీ నేతలు, పోలీసుల మధ్య తోపులాట చోటు చేసుకుంది. స్థానికంగా ఉద్రిక్త వాతావరణం నెలకొంది. మరోవైపు గాంధీ భవన్ వద్ద భారీగా పోలీసులను మోహరించారు. మంగళవారం గాంధీభవన్‌లో జరిగిన పీసీసీ కార్యవర్గ సమావేశంలో సీఎం రేవంత్ రెడ్డి మాట్లాడుతూ.. హిందూ దేవుళ్లపై వ్యాఖ్యలు చేశారు. దీనిపై బీజేపీ నేతలు బుధవారం స్పందిస్తూ..నిరసన వ్యక్తం చేశారు.సీఎం రేవంత్ రెడ్డి క్షమాపణలు చెప్పే వరకు తాము పోరాటం చేస్తామని ఈ సందర్భంగా వారు స్పష్టం చేశారు. గాంధీ భవన్‌ను ముట్టడించేందుకు వీహెచ్‌పీ, ఆర్ఎస్ఎస్ శ్రేణులు సైతం సమాయత్తమవుతున్నట్లు సమాచారం. గాంధీ భవన్ వద్ద పోలీసులను భారీగా మోహరించారు. ఇక సీఎం రేవంత్ రెడ్డి చేసిన ఈ వ్యాఖ్యల్లో ఎటువంటి తప్పు లేదని కాంగ్రెస్ పార్టీ నేతలు స్పష్టం చేస్తున్నారు. నేతల మధ్య ఏమైనా మనస్పర్థలు ఉంటే వాటిని అధిగమించి.. అందరిని కలుపుకుని పోవాలనే ఉద్దేశ్యంతో సీఎం రేవంత్ రెడ్డి హిందూ దేవుళ్లను ఉదాహరించారని చెప్పారు. అంతేకాని హిందూ దేవుళ్లను కించపరిచే ఉద్దేశ్యం సీఎం రేవంత్ రెడ్డికి ఎట్టి పరిస్థితుల్లో లేదని పార్టీ సీనియర్ నేతలు స్పష్టం చేస్తున్నారు. అదీకాక రేవంత్ రెడ్డి పాలనపై విమర్శించేందుకు బీజేపీ నేతలకు ఏ అంశం దొరకలేదని చెప్పారు. అందుకే సీఎం రేవంత్ రెడ్డి వ్యాఖ్యలను వారు ఆక్షేపిస్తున్నారని చెప్పారు..

# హయత్‌నగర్‌లో బాలుడిపై కుక్కల దాడి - చర్యలు తీసుకోవాలని అధికారులకు సీఎం ఆదేశం



హైదరాబాద్ నగరంలోని హయత్‌నగర్‌లో మూగబాలుడిపై కుక్కల దాడి ఘటనపై ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి స్పందించారు. ప్రస్తుతం బాలుడి ఆరోగ్య పరిస్థితి గురించి అధికారులను వివరాలు అడిగి తెలుసుకున్నారు. అతడికి మెరుగైన వైద్యం అందించాలని అధికారులను ఆదేశించారు. వీధికుక్కల కట్టడి కోసం వెంటనే చర్యలు తీసుకోవాలని ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా చూడాలని తెలిపారు. ఒక్కసారిగా తరిమిన కుక్కల సమూహం : మంగళవారం 15 నుంచి 20 వీధి కుక్కలు ఒకేసారి దాడి చేయడంతో ప్రేమ్‌చంద్ అనే మూగ బాలుడు తీవ్రగాయాలతో ఆసుపత్రి పాలయ్యాడు. ప్రకాశం జిల్లాకు చెందిన సీహెచ్ తిరుపతిరావు, చంద్రకళ దంపతులు ఎల్బీనగర్ మన్సూరాబాద్ సమీపంలోని శివగంగ కాలనీలో నివాసం ఉంటున్నారు. వీరి కుమారుడు ప్రేమ్‌చంద్ (చింటు) పుట్టుకతో మూగ. నిన్న ఉదయం ఇంటి నుంచి దుకాణంలో సరుకులు కొనుక్కోవడానికి వీధిలోకి వెళ్లినప్పుడు ఒక్కసారిగా కుక్కలు తరుముతూ అతడిపై దాడి చేశాయి. స్వెటర్ లేకపోయినా, ఆలస్యమైనా ప్రాణాలు పోయేవి : ప్రేమ్‌చంద్ దుస్తులను కుక్కలు కొరికేసి మరీ దారుణంగా కరిచాయి. శీతాకాలం కావడంతో ప్రేమ్‌చంద్ స్వెటర్ ధరించాడు. ఆ స్వెటర్‌ను నోటితో కరిచి పట్టుకున్న కుక్కలు బాలుడిని అమాంతం ఈడ్చుకెళ్లాయి. స్వెటర్ లేకుంటే బాలుడి ప్రాణాలతో ఉండేవాడు కాదు. మూగ వాడు కావడంతో కేకలు వేయలేక ప్రేమ్‌చంద్ నిస్సహాయంగా పడిపోయాడు. అది గమనించిన ఓ స్థానికుడు కర్రతో కుక్కలను బెదిరించి వాటిని తరిమికొట్టాడు. అనంతరం 108కు సమాచారం ఇచ్చారు. తొలుత బాలుడిని నల్లకుంటలోని ఫీవర్ ఆసుపత్రికి తీసుకువెళ్లగా వైద్యుల సూచనతో నిలోఫర్ ఆసుపత్రికి తరలించారు. ప్రస్తుతం ఎమర్జెన్సీ వార్డులో ఉంచి అతడికి ట్రీట్‌మెంట్ అందిస్తు న్నారు. ఈ ఘటనలో బాలుడి చెవి తెగిపోయింది. దానికి శస్త్ర చికిత్స చేసినట్లు వైద్యులు తెలిపారు. తల, నడుము, వీపు భాగాల్లో ఘోరంగా తీవ్ర గాయాలయ్యాయి. కాస్త ఆలస్యమైతే కుక్కల దాడిలో ప్రేమ్‌చంద్ ప్రాణాలు కోల్పో యేవాడని డాక్టర్లు తెలిపారు. చీఫ్ వెటర్నరీ అధికారి హాజరుకు న్యాయస్థానం ఆదేశం : వీధి కుక్కల నియంత్రణలో భాగంగా సుప్రీంకోర్టు మార్గద ర్శకాలను కచ్చితంగా అమలు చేయాల్సిందేనం టూ ప్రభుత్వానికి, జీహెచ్ఎంసీకి మంగళవారం హైకోర్టు ఆదేశాలు జారీ చేసింది. వీధి కుక్కలను పట్టుకొని స్టెరిలైజేషన్ చేసి, టీకాలు వేసిన తరువాత వాటిని ఆశ్రయ కేంద్రాలకు తరలిం చాల్సిందేనని తేల్చి చెప్పింది. ఈనెల 9న చీఫ్ వెటర్నరీ అధికారి వ్యక్తిగతంగా కానీ, వీడియో కాన్ఫరెన్స్ ద్వారాగానీ కోర్టుకు హాజరుకావాలని ఆదేశించింది. వీధి కుక్కల నియం త్రణలో న్యాయస్థానం మార్గదర్శకాలను అమలు చేయాలన్న వినతి పత్రాలను పట్టించుకోకపోవడాన్ని సవాలు చేస్తూ అసోసియేషన్ ఫర్ యానిమల్ షెల్టర్ అండ్ రెస్క్యూ ఎయిడ్ (ఆస్రా) సంస్థ పిటిషన్ దాఖలు చేసింది. దీనిపై జస్టిస్ బి.విజయ్‌సేన్‌రెడ్డి మంగళవారం విచారణ చేపట్టారు. వాదనలను విన్న తర్వాత రెండు యానిమల్ బర్త్ కంట్రోల్ సెంట ర్లను సందర్శించి మొబైల్‌తో చిత్రీకరించడానికి పిటిషనర్‌కు అనుమతించాలని, ఇందులో ఎలాంటి ఇబ్బందులు సృష్టిం౯రాదంటూ విచారణను ఈనెల 9వ తేదీకి వాయిదా వేశారు.

# రవికి పోలీసులు బంపర్ ఆఫర్




**హైదరాబాద్, డిసెంబర్ 03:** టెక్నాలజీపై ఉన్న పట్టుతో కొత్త సినిమాలను పైరసీ చేసి.. చిత్ర పరిశ్రమకు ఐ బొమ్మ రవి చుక్కలు చూపించారు. అలాంటి రవికి పోలీసులు బంపర్ ఆఫర్ ఇచ్చినట్లు తెలుస్తోంది. అతడి తెలివితేటలను విచారణలో భాగంగా పోలీస్ ఉన్నతాధికారులు గుర్తించారు. పోలీసు శాఖలోని సైబర్ క్రైమ్ విభాగంలో పని చేస్తావా? అంటూ రవిని వారు అడిగినట్లు సమాచారం. మంచి జీతం సైతం ఇస్తామని అతడికి ఆఫర్ చేశారని తెలుస్తోంది. రవి మాత్రం వారి ఇచ్చిన ఆఫర్‌ను తిరస్కరించారట.ఇమ్మడి రవిని కస్టడీలోకి తీసుకుని విచారించిన పోలీసులు అనేక కొత్త విషయాలు రాబట్టినట్లు తెలుస్తోంది. విచారణలో భాగంగా 'ఐ బొమ్మ క్లోజ్ అయింది. కదా.. తర్వాత ఏం చేస్తావంటూ' రవిని పోలీసులు ప్రశ్నించారు. కరేబియన్ దీవుల్లో రెస్టారెంట్ ఏర్పాటు చేస్తానని వారికి చెప్పినట్లు సమాచారం.ఆ రెస్టారెంట్‌లో తెలంగాణ, ఆంధ్రా తోపాటు దేశంలోని వివిధ ప్రముఖ వంటకాలను ఆ దీవుల్లోని ప్రజలకు రుచి చూపించడం ద్వారా డబ్బు సంపాదిస్తానని సమాధానం ఇచ్చినట్లు తెలుస్తోంది. మరి ఆ రెస్టారెంట్‌కు ఏం పేరు పెడతావంటూ రవిని పోలీసులు ప్రశ్నించగా.. ఐ బొమ్మ పేరే పెడతానని రవి ఈ సందర్భంగా పోలీసులకు స్పష్టం చేసినట్లు సమాచారం.

# ఫ్యూచర్ సిటీ ఓ పెద్ద స్కామ్




**హైదరాబాద్:** పారిశ్రామికీకరణ వల్ల దెబ్బతిన్న దేశాలు చాలా ఉన్నాయని, మానవీయ కోణం లేకుండా ఏ అభివృద్ధి అయినా విధ్వంసానికి దారి తీస్తుందని పలువురు వక్తలు అన్నారు. ఫ్యూచర్ సిటీ అనేది పెద్ద స్కామ్ అని, రాష్ట్ర ప్రభుత్వం హిల్ట్ పాలసీని వెంటనే రద్దు చేయాలని డిమాండ్ చేశారు. సిగ్నల్ టీవీ ఆధ్వర్యంలో సోమాజిగూడ ప్రెస్‌క్లబ్‌లో హిల్ట్ పాలసీ స్కీమా.. స్కామా అనే అంశంపై సీనియర్ జర్నలిస్ట్ శివారెడ్డి అధ్యక్షతన రౌండ్‌టేబుల్ సమావేశం జరిగింది. ప్రొఫెసర్ హరగోపాల్ మాట్లాడుతూ.. పారిశ్రామికీకరణ జరిగినంత మాత్రాన మానవ అభివృద్ధి జరగదని, ఇలాంటి అభివృద్ధితో ఎలాంటి ప్రయోజనం ఉండదని అన్నారు.మానవ విలువలు, జీవన ప్రమాణాలు మెంౘగు పడాల్సిన అవసరం ఉందని తెలిపారు. ప్రభుత్వానికి ఇండస్ట్రీ పాలసీ మీద స్పష్టత లేదని, పాశ్చాత్య అభివృద్ధి నమునాపై జాగ్రత్తగా ఆలోచించాలని చెప్పారు. సీనియర్ జర్నలిస్ట్ విజయ్ కుమార్ మాట్లాడుతూ హైదరాబాద్ చుట్టూ 9 వేల ఎకరాలు హిల్ట్ పాలసీలో భాగంగా ఇతర అవసరాల కోసం కేటాయించారని, దీనికి సంబంధించిన పూర్తి వివరాలతో ఓ శ్వేత పత్రం విడుదల చేయాలన్నారు. చండీగఢ్‌పై జరిగిన కుట్ర మాదిరిగా కేంద్ర ప్రభుత్వం ఇతర నగరాలపై కూడా కన్నేసిందని ఆరోపించారు. రాజకీయ నాయకుల స్వార్థంతో హైదరాబాద్ నగరం పూర్తిగా నాశనం అయ్యే పరిస్థితి దాపురించిందని, బీజేపీ కూడా దీనికి సహకరిస్తున్నట్లు తెలుస్తున్నదని అన్నారు. పర్యావరణ వేత్త పాపారావు మాట్లాడుతూ ఫ్యూచర్ సిటీ అనేది పెద్ద స్కామ్ అని, సెంట్రల్ యూనివర్సిటీ భూములను కూడా సేకరించాలని చూశారని, సుప్రీంకోర్టు చీవాట్లు పెడితే ఊరుకున్నారని తెలిపారు. కాలుష్యంపై అవగాహన లేకుండా భూములు సేకరించాలని చూస్తున్నారని చెప్పారు. ఎంఎస్ఎంఈ జేఏసీ చైర్మన్ కోటేశ్వరరావు మాట్లాడుతూ పరిశ్రమల ఏర్పాటుకు భూముల అవసరమని, భూములు విక్రయిస్తారా? లీజుకు ఇస్తారా? అనేది ప్రభుత్వ నిర్ణయం తీసుకోవాలన్నారు. సీనియర్ జర్నలిస్ట్ శైలేష్ రెడ్డి మాట్లాడుతూ దేశంలో రాజకీయాలన్నీ భూముల చుట్టే తిరుగుతున్నాయన్నారు. హిల్ట్ పాలసీ పెద్ద భూ దోపిడీ అని విమర్శించారు. బక్క జడ్సన్ మాట్లాడుతూ కాంగ్రెస్ తెచ్చిన ప్రతి పాలసీ దోపిడీ కోసమే, రేవంత్‌రెడ్డి ఆలోచనలన్నీ లాక్కోవడానికేనని అన్నారు. రాష్ట్ర గ్రంథాలయ సంస్థ మాజీ చైర్మన్ ఆయాచితం శ్రీధర్ మాట్లాడుతూ నగరం రూపురేఖలు మార్చే హిల్ట్ పాలసీపై తొందర ఎందుకని, దీనిపై విస్తృత చర్చ జరగాలని అన్నారు. ఇన్ని వేల ఎకరాలు అన్యాక్రాంతం చేస్తుంటే ఎవరూ చూస్తూ ఊరుకోరని తెలిపారు. విస్తృత చర్చ లేకుండా ఈ పాలసీ ఎలా తెచ్చారని బీఆర్ఎస్ నాయకుడు చాడ వెంకట్ రెడ్డి ప్రశ్నించారు. ఈ సమావేశంలో బీజేపీ సీనియర్ నాయకుడు ప్రకాష్ రెడ్డి, మర్రి ప్రభాకర్, రమణ, తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా పలు తీర్మానాలు చేశారు.

# రేవంత్ సర్కార్ అంటే అప్పులు చేయడం ప్రభుత్వ భూములు అమ్మడం



**హైదరాబాద్:** రేవంత్ సర్కార్ అంటే అప్పులు చేయడం, ప్రభుత్వ భూములు అమ్మడం అని శాసనమండలిలో ప్రతిపక్ష నేత మధుసూదనాచారి విమర్శించారు. తెలంగాణ ప్రాంత ప్రయోజనాలకు కాంగ్రెస్ విఘాతం కలిగిస్తోందని ఆరోపించారు. వ్యక్తిగత ప్రయోజనాల కోసమే రేవంత్ ప్రభుత్వం ప్రయత్నిస్తుందని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం తీసుకొచ్చిన హిల్ట్ పాలసీపై బీఆర్ఎస్ పోరుబాట పట్టింది. ఈ నేపథ్యంలో మౌలాలి ఇండస్ట్రియల్ ఏరియాలో బీఆర్ఎస్ నేతలు పర్యటించారు. ఈ సందర్భంగా మండలిలో ప్రతిపక్షనేత మధుసూదనాచారి, ఎమ్మెల్యే మర్రి నిరసన దీక్షలు చేపట్టారు. తెలంగాణను దోచుకుంటున్న దండుపాళ్యం ముఠా అంటూ ప్లకార్డులు ప్రదర్శించారు. హిల్ట్ పాలసీని రద్దు చేయాలని నినాదాలు చేశారు.కాంగ్రెస్ ప్రభుత్వ ప్రజావ్యతిరేక విధానాలను మధుసూదనాచారి తీవ్రంగా ఖండించారు. తెలంగాణ సంపదను రేవంత్ రెడ్డి దోచుకుంటున్నారని మండిపడ్డారు. కేసీఆర్ నాయకత్వంలోనే హైదరాబాద్ అభివృద్ధి జరిగిందని తెలిపారు. బీఆర్ఎస్ హయాంలో హైదరాబాద్‌కు అనేక కంపెనీలు క్యూ కట్టాయని పేర్కొన్నారు. కేసీఆర్ పాలనలో ప్రపంచంతోనే పారిశ్రామికరంగంలో పోటీపడ్డామని గుర్తుచేశారు. కానీ రేవంత్ రెడ్డి హైదరాబాద్ బ్రాండ్‌ను దెబ్బతీస్తున్నారని విమర్శించారు. తెలంగాణ ప్రయోజనాలను నిర్వీర్యం చేసేందుకు కుట్రలు పన్నారని అన్నారు.తెలంగాణకు కాంగ్రెస్ ద్రోహం చేసిందని మధుసూదనాచారి అన్నారు. తెలంగాణ జాతిని అవమానించడమే కాంగ్రెస్ విధానమని విమర్శించారు. రెండేళ్ల కాంగ్రెస్ పాలనలో ప్రజలను నరకం చూస్తున్నారని అన్నారు. కమీషన్ల కోసం ప్రభుత్వం దుర్మార్గంగా వ్యవహరిస్తోందని మండిపడ్డారు. హిల్ట్ పాలసీని వెంటనే రద్దు చేయాలని డిమాండ్ చేశారు. కప్పం చెల్లించడం కోసమే రేవంత్ రెడ్డి ఢిల్లీ పర్యటనలకు వెళ్తున్నారని ఎద్దేవా చేశారు. తెలంగాణ ప్రజలు రాహుల్ గాంధీ లాంటి అమాయకులు కాదని.. రేవంత్ మోసాలు గమనిస్తున్నారని అన్నారు.

# ఏపీలో స్క్రబ్ టైఫస్ అలర్ట్



**అమరావతి :** ఆంధ్రప్రదేశ్‌లో ముఖ్యంగా ఉత్తరాంధ్ర జిల్లాలను స్క్రబ్ టైఫస్ వ్యాధి వణికిస్తోంది. ఈ వ్యాధి బారిన పడిన వారి సంఖ్య క్రమంగా పెరుగుతోంది. ఇటీవల వారం వ్యవధిలోనే ఏడు కేసులు నమోదయ్యాయి. విజయనగరం జిల్లాలో ఈ వ్యాధి బారిన పడి రాజేశ్వరి అనే మహిళ మృతిచెందడంతో ఆందోళనలు నెలకొన్నాయి. ఈ నేపథ్యంలో ఏపీ సీఎం చంద్రబాబు రంగంలోకి దిగారు. స్క్రబ్ టైఫస్ వ్యాధిపై ప్రజల్లో అవగాహన కల్పించించేందుకు చర్యలు తీసుకోవాలని అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. స్క్రబ్ టైఫస్ తీవ్రత పెరగకముందే.. ఈ వ్యాధి బారిన పడిన వారికి చికిత్స అందించాలని అధికారులకు ముఖ్యమంత్రి చంద్రబాబు చెప్పారు.రాష్ట్రంలో స్క్రబ్ టైఫస్ కేసులు పెరుగుతున్న నేపథ్యంలో.. కేసుల నమోదుపై వైద్యారోగ్య శాఖ కార్యదర్శి సౌరభ్ గౌర్‌తో మంగళవారం (డిసెంబర్ 2) రాష్ట్ర సచివాలయంలో ముఖ్యమంత్రి చంద్రబాబు రివ్యూ మీటింగ్ నిర్వహించారు. ఇటీవల విజయనగరం జిల్లాలో స్క్రబ్ టైఫస్ వల్ల రాజేశ్వరి అనే మహిళ మృతిచెందడం గురించి ప్రస్తావించిన సీఎం.. ఇలాంటి ఘటనలు మరెక్కడా జరగకుండా చూడాలని అధికారులను ఆదేశించారు. కీటకాలు కుట్టడం వల్ల చనిపోయే పరిస్థితి రాకుండా చర్యలు తీసుకోవాలని సూచించారు. అంతేకాకుండా ఈ పురుగుల బారిన పడకుండా.. ప్రజలకు అర్థమయ్యేలా వివరించాలని చెప్పారు.కాగా, విజయనగరం జిల్లాలో రాజేశ్వరి అనే మహిళను చిగ్గర్‌మైట్ అనే కీటకం కుట్టిందని అధికారులు ముఖ్యమంత్రికి వివరించారు. ఆ తర్వాత ర్యాపిడ్ పరీక్ష చేయగా స్క్రబ్ టైఫస్ పాజిటివ్‌గా తేలిందని చెప్పారు. స్క్రబ్ టైఫస్ అంటువ్యాధి కాదని.. ఈ కీటకం కుడితే శరీరంపై దద్దుర్లు, పుండ్లు ఏర్పడతాయని తెలిపారు. అధిక జ్వరం, చలి, తీవ్ర తలనొప్పి, కండరాల నొప్పులు వంటి లక్షణాలు కనిపిస్తాయని వెల్లడించారు. సకాలంలో చికిత్స అందిస్తే ఎలాంటి ఇబ్బందీ ఉండదని వివరించారు. అయితే ప్రభావిత ప్రాంతాల్లో పరిసరాలు శుభ్రంగా ఉంచుకునేలా.. కీటకాలు కుట్టిన వెంటనే వైద్యులను సంప్రదించేలా అవగాహన కల్పించాలని సీఎం చంద్రబాబు ఆదేశించారుఇలా చేయకుంటే ప్రమాదం!స్క్రబ్ టైఫస్ వ్యాధి రాకుండా ఉండాలంటే.. ముందుగా లార్వల్ మైట్స్ (%శ్రీ%పురుగులను దగ్గరికి రానివ్వొద్దు. అందుకోసం ఇంటి పరిసరాల్లో చెత్త పేరుకుపోకుండా చూసుకోవాలి. ఇంట్లో పొడి వాతావరణం ఉండేలా ఏర్పాట్లు చేసుకోవాలి. తడిసిన దుస్తులు ధరించొద్దు. కాళ్లు, చేతులు పూర్తిగా కప్పి ఉంచే దుస్తులను వేసుకోవాలి. పంట పొలాల్లో పనిచేసేటప్పుడైనా, ఇంట్లో ఉన్న సమయంలోనైనా ఏదైనా పురుగు కుట్టినట్లు అనిపిస్తే.. వెంటనే డాక్టర్లను సంప్రదించాలి. ఈ వ్యాధి గురించి ఆందోళన చెందాల్సిన అవసరం లేకపోయినా.. నిర్లక్ష్యం చేయకూడదని నిపుణులు చెబుతున్నారు. ముఖ్యంగా ఈ వ్యాధి ప్రభావం ఎక్కువగా ఉన్న ప్రాంతాల్లో ఉండే ప్రజలు జాగ్రత్తగా పాటించాలని సూచిస్తున్నారు.

## పన్నుల వసూళ్లకు సమానంగా ఏపీకి పంపిణీ



**న్యూఢిల్లీ:** దేశవ్యాప్తంగా గత ఐదేళ్లలో రాష్ట్రాల వారీగా సేకరించిన ప్రత్యక్ష పన్నులు, స్థూల జీఎస్‌టీ వసూళ్ల మొత్తం రూ.111.75 లక్షల కోట్లు కాగా.. ఆ కాలంలో రాష్ట్రాలకు పన్ను పంపిణీ, ఫైనాన్స్ కమిషన్ గ్రాంట్లు, కేంద్ర ప్రాయోజిత పథకాల రూపేణా కేంద్రం బదిలీ చేసిన మొత్తం రూ.75.12 లక్షల కోట్లు అని కేంద్రం వెల్లడించింది. రాజ్యసభలో సీపీఎం సభ్యుడు జాన్ బ్రిటాస్ అడిగిన ప్రశ్నకు కేంద్ర ఆర్థిక సహాయ మంత్రి పంకజ్ చౌదరి ఈ మేరకు సమాధానం ఇచ్చారు. ఏపీ నుంచి రూ.3.32 లక్షల కోట్లు వసూలు కాగా, కేంద్రం ఏపీకి రూ.3.23 లక్షల కోట్లు బదిలీ చేసిందన్నారు. ఏపీలో వసూళ్లకు దాదాపు సమానంగా కేంద్రం నుంచి నిధులు బదిలీ అయ్యాయని పంకజ్ చౌదరి వివరించారు.

## ఆర్థిక కారిడార్ అమరావతి



**అమరావతి :** రాజధాని అమరావతి ఎకనామిక్ కారిడార్‌గా అవతరించబోతోంది. ఇటీవల సీఎం చంద్రబాబు ఉన్నతస్థాయి సమావేశం నిర్వహించి రాష్ట్రాన్ని మూడు జోన్లుగా విభజించి ప్రణాళికలు సిద్ధం చేయాలని ఆదేశించారు. అమరావతి ఎకనామిక్ జోన్‌లో గుంటూరు, పల్నాడు, బాపట్ల, ప్రకాశం, కృష్ణా, ఎన్‌టీఆర్, ఏలూరు, త్వరలో ఏర్పడబోయే మార్కాపురం జిల్లాలుంటాయి. ఈ నేపథ్యంలో అమరావతి ఎకనామిక్ కారిడార్‌కు త్వరలోనే రూపకల్పన జరగనుంది. విజన్ ప్రణాళికలు రూపకల్పన జరిగి కార్యరూపం దాల్చితే అమరావతి ఎకనామిక్ కారిడార్ రాష్ట్రానికే తలమానికంగా మారుతుందని నిపుణులు అభిప్రాయం వ్యక్తం చేస్తున్నారు. కాగా అమరావతి ఎకనామిక్ కారిడార్ కార్యకలాపాల పర్యవేక్షణకు ఒక సీనియర్ ఐఏఎస్ అధికారిని ప్రభుత్వం నియమించనుంది. ఈ కారిడార్ రాష్ట్రానికి కేంద్ర బిందువుగా ఉండనున్న దృష్ట్యా ప్రధానంగా ఫైనాన్స్, డీప్ టెక్నాలజీ, రీసెర్చ్ అండ్ డెవలప్‌మెంట్ (ఆర్ అండ్ డీ) సంస్థలపై ప్రభుత్వం దృష్టి సారించనుంది. రాజధానిలో ఇప్పటికే క్వాంటమ్ వ్యాలీ నిర్మాణానికి రాష్ట్ర ప్రభుత్వం శరవేగంగా అడుగులు వేస్తోంది. మరోవైపు అమరావతిలో ఆర్థిక నగరాన్ని నిర్మించేందుకు ఇటీవలే అంకురార్పణ జరిగింది.దేశ చరిత్రలోనే ఎప్పుడూ లేని విధంగా ఒకే రోజున 15 జాతీయ బ్యాంకులు, బీమా కంపెనీలు రీజినల్ కార్యాలయాల ఏర్పాటుకు శంకుస్థాపన చేశాయి. కంపెనీలు కూడా త్వరలోనే వాటి కార్యాలయాల నిర్మాణాలను ప్రారంభించనున్నాయి.

# జగన్ హయాంలో భూ రికార్డులు తారుమారు సీఎం చంద్రబాబు ఫైర్



**తూర్పుగోదావరి జిల్లా, డిసెంబరు3 :** వైసీపీ అధినేత వైఎస్ జగన్ మోహన్ రెడ్డిపై ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. జగన్ హయాంలో వ్యవసాయం అస్తవ్యస్థం అయ్యిందని విమర్శలు చేశారు. (బుధవారం) తూర్పుగోదావరి జిల్లా గోపాలపురం నియోజకవర్గంలోని నల్లజర్లలో సీఎం చంద్రబాబు పర్యటించారు. ఈ సందర్భంగా పలు అభివృద్ధి కార్యక్రమాల్లో ముఖ్యమంత్రి పాల్గొన్నారు. అనంతరం మీడియాతో ప్రసంగించారు సీఎం చంద్రబాబు.వైసీపీ హయాంలో భూములు కబ్జా చేయడానికి 22ఏ విధానం.వైసీపీ హయాంలో భూ రికార్డులు తారుమారు చేశారని ఆరోపించారు. ఇష్టం ఉంటే భూరికార్డులు అలాగే ఉంచారని.. భూములు కబ్జా చేయాలనుకుంటే 22ఏ విధానం అనుసరించారని ఆరోపించారు. వైసీపీ నేతలు ప్రభుత్వ భూములను ఆక్రమించారని విమర్శించారు. గత జగన్ ప్రభుత్వం పశువులకు దాణా కూడా ఇవ్వలేదు. వైసీపీ అక్రమాలను అరికట్టేందుకు ప్రధానమంత్రి నరేంద్రమోదీ, పవన్ కల్యాణ్‌లతో కూటమి కట్టి ఎన్నికలకు వెళ్లామని గుర్తుచేశారు. చరిత్రలో ఎప్పుడు లేనంతగా రికార్డు సీట్లను తమకు ప్రజలు ఇచ్చారని చెప్పుకొచ్చారు. 90 శాతం సీట్లను తమకు ప్రజలు ఇచ్చారని గుర్తుచేశారు. మొదటగా రైతుల సమస్యలు పరిష్కరించాలని అనుకున్నామని దాని తర్వాత మిగతా సమస్యలపై దృష్టి సారించామని తెలిపారు. వ్యవసాయంలో ప్రభుత్వానికి ఆదాయం వస్తోందని పేర్కొన్నారు సీఎం చంద్రబాబు.వ్యవసాయం ద్వారా ఆరు శాతం ఆదాయం.'వ్యవసాయం ద్వారా రాష్ట్రానికి ఆరు శాతం ఆదాయం వస్తుంది. వ్యవసాయంలో ఖర్చులెక్కువ ఆదాయం తక్కువ. వ్యవసాయమే మన బలం.. ఈరంగంలో అనేక సమస్యలు వస్తున్నాయి. వ్యవసాయంలో జూదం వద్దు. సమస్యలు అన్ని ఒకేసారి పరిష్కారం అయిపోతాయని భావించి ముందుకు వెళ్తే, నష్టపోయే పరిస్థితి వస్తుంది. రైతుల్లో కూడా మార్పు రావాలి. మేము రూపాయి ఇస్తే, మీరు రుపాయి ఖర్చుపెట్టాలి. చదువుకునే పిల్లలు కూడా వ్యవసాయం అంటే పొలాల నుంచే నేర్చుకోవాలి. ప్రస్తుతం వ్యవసాయ పనులు చేయడానికి ప్రజలు ముందుకు రావడం లేదు.. అందుకే యాంత్రికరణ జరగాలి. మీరు పండించే పంట విలువ ఇక్కడ పరిస్థితిపై ఆధారపడి ఉండదు. ఇతర దేశాలు, ఇతర ప్రాంతాల్లో జరిగే పరిణామాలపై ఆధారపడి ఉంటాయి. రైతులకు గిట్టుబాటు ధర రావాలి.. ఆదాయం పెరగాలి. ఇప్పుడు ఉభయ గోదావరి జిల్లాల వాసులతో పాటు రాయలసీమ వాసులకు డయాబెటిస్ వస్తోంది. రాష్ట్రాన్ని ఒక మోడల్ స్టేట్‌గా మారుస్తాం. విశాఖపట్నం సమ్మిట్‌లో ఎప్పుడూ రానంత పెట్టుబడులు వచ్చాయి' అని సీఎం చంద్రబాబు పేర్కొన్నారు. నదులను అనుసంధానం చేస్తాం. 'జఠిలమైన వ్యవసాయ సమస్య పరిష్కరించడానికి ఐదు సూత్రాలు అమలు చేస్తున్నాం. ఇందులో భాగంగానే నీటి భద్రత కల్పించాలని భావించాం. గంగా, కావేరి నదులను అనుస ంధానం చేయాలని అప్పుడే నిర్ణయించాం. ఇప్పట్లో సాధ్యం కాదని, కనీసం మన రాష్ట్రంలో నదులను అనుసంధానం చేయా లని నిర్ణయించాం. గోదావరి జలాలను ఉత్తరాంధ్రకు ఎట్టి పరిస్థి తుల్లోనైనా తరలిస్తాం. భూమిని జలాశయంగా చేసి, భూగర్భ జలాలు పెంచితే నీటి సమస్య ఉండదు. నేను చాలా సమస్యలు పరిష్కరించగలను. రైతుల సమస్యలు పరిష్కరించడానికి కొంత సమయం పడుతుంది. గతంలో రాష్ట్రాన్ని అస్తవ్యస్థం చేశారు. కరెంటు చార్జీలను పెంచబోం. గోదావరి, కృష్ణా నదులను అనుసంధానం చేస్తున్నాం. పెన్నా నది వరకు తీసుకువెళ్తాం. ప్రతీ ఎకరానికి నీరు అందేలా చేస్తాం. ఏపీలో తాగడానికి, వ్యవసాయానికి, పారిశ్రామికరంగానికి నీటి ఎద్దడి లేకుండా చర్యలు తీసుకుంటాం' అని సీఎం చంద్రబాబు వ్యాఖ్యానించారు.

## వివేకా హత్య కేసు కోర్టు ఏం చెప్పబోతోంది కొనసాగుతున్న హైటెన్షన్



**కడప, డిసెంబరు3 :** మాజీ మంత్రి వైఎస్ వివేకానందరెడ్డి హత్య కేసులో () సమగ్ర దర్యాప్తు జరపాలని సీబీఐ కోర్టులో () ఆయన కూతురు సునీతారెడ్డి పిటిషన్ దాఖలు చేశారు. సునీత దాఖలు చేసిన పిటిషన్‌పై బుధవారం) న్యాయస్థానం విచారణ చేసింది. ఈ క్రమంలో సునీత వేసిన పిటిషన్‌పై వాదనలు పూర్తి అవడంతో తీర్పును రిజర్వ్ చేసింది సీబీఐ కోర్టు. ఈ నెల 10వ తేదీన తీర్పు వెల్లడించనుంది సీబీఐ కోర్టు. ఈ కేసులో తదుపరి దర్యాప్తు జరిపించేలా సీబీఐకు న్యాయస్థానం ఆదేశాలు ఇవ్వాలంటూ సునీత న్యాయవాదులు వాదనలు వినిపించారు.తన తండ్రి హత్య కేసులో సమగ్ర దర్యాప్తు జరపకపోతే అసలైన వ్యక్తులు తప్పించుకునే ప్రమాదం ఉందని పేర్కొన్నారు సునీత. ఇదే కేసులో సప్లమెంటరీ ఛార్జ్‌షీట్ దాఖలు చేసేలా సీబీఐకి ఆదేశాలు ఇవ్వాలని సీబీఐ కోర్టు దృష్టికి తీసుకెళ్లారు సునీత తరుపు న్యాయవాది. ఈ కేసులో సమగ్ర దర్యాప్తు జరిపితే ఇప్పటివరకు వెలుగు చూడని సంచలన విషయాలు బయటకు వస్తాయని అభిప్రాయపడ్డారు సునీతారెడ్డి.

## డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్‌ను మంత్రివర్గం నుంచి తొలగించాలి



హైదరాబాద్ : ఏపీ డిప్యూటీ సీఎం పదవికి పవన్ కళ్యాణ్ అనర్హుడని సీపీఐ జాతీయ కంట్రోల్ కమిషన్ చైర్మన్ డాక్టర్ కే నారాయణ విమర్శించారు. ఆయన్ను మంత్రివర్గం నుంచి తొలగించాలని డిమాండ్ చేశారు. కోనసీమ జిల్లా పర్యటన సందర్భంగా పవన్ కళ్యాణ్ చేసిన వ్యాఖ్యలు రెండు రాష్ట్రాల మధ్య చిచ్చుపెట్టేలా, ఐక్యతకు భంగం కలిగించేలా ఉన్నాయని ఆయన పేర్కొన్నారు.తెలుగు రాష్ట్రాలు సాంకేతికంగా విడిపోయినప్పటికీ.. ప్రజలు కలిసే ఉన్నారని నారాయణ తెలిపారు. తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తన కుమార్తెను ఏపీలోని భీమవరం ప్రాంతానికి చెందిన వ్యక్తికి ఇచ్చి పెళ్లి చేసిన విషయాన్ని గుర్తుచేశారు. పవన్ కళ్యాణ్ రాజకీయాల్లోకి వచ్చిన తొలిరోజుల్లో తనకు చేగువేరా ఆదర్శమని చెప్పాడని.. ఇప్పుడు సావర్కర్‌ను భుజాన వేసుకుని సనాతన ధర్మం అంటూ తిరుగుతున్నాడని విమర్శించారు. సనాతన ధర్మం కోసం తిరగాలని అనుకుంటే తమకేమీ అభ్యంతరం లేదని.. కాకపోతే రాజకీయాలను వదిలేసి ఆ పనిచేసుకోవాలని హితవుపలికారు.దిష్టి తగిలింది వంటి మాటలు మాట్లాడే సనాతనవాదికి రాజకీయాల్లో ఉండే అర్హత లేదని నారాయణ వ్యాఖ్యానించారు. పవన్ కళ్యాణ్ రాజకీయాలకు తగడని పేర్కొన్నారు. తక్షణమే పవన్ కళ్యాణ్‌ను మంత్రివర్గం నుంచి బర్తరఫ్ చేయాలని డిమాండ్ చేశారు.

## రైతన్నా మీ కోసం రెట్టింపు చేయడమే లక్ష్యం




**శ్రీ సత్య సాయి :** రాష్ట్రంలో వ్యవసాయాన్ని లాభసాటిగా మార్చేందుకు ప్రభుత్వం రూపొందించిన పంచసూత్రాలు ప్రతి రైతు వరకు చేరాలనే లక్ష్యంతో చేపట్టిన కార్యక్రమమే "రైతన్నామీ కోసంఈ అవగాహన కార్యక్రమం ఈ రోజు కదిరి నియోజకవర్గంలోని గాండ్లపెంట మండలం కురుమామిడి పంచాయతీ రెక్కమాను రైతు సేవ కేంద్రంలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కదిరి శాసనసభ్యులు కందికుంట వెంకటప్రసాద్ ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే కందికుంట వెంకటప్రసాద మాట్లాడుతూ ప్రభుత్వం దీర్ఘకాలిక దూరదృష్టితో రూపొందించిన పంచసూత్రాలు రైతుల ఆదాయాన్ని రెట్టింపు చేయడమే లక్ష్యమని తెలిపారు.నూతన విధానాలు, ఆధునిక సాంకేతికత, తక్కువ వ్యయంతో అధిక దిగుబడులు, పంట భీమా, నీటి వినియోగ సమర్థత వంటి అంశాలను రైతులు అవలంబిస్తే.. వ్యవసాయం మళ్లీ లాభదాయక రంగమవుతుందని పేర్కొన్నారు. రైతు సేవా కేంద్రాలు రైతుల సమస్యలకు పరిష్కార వేదికగా మారాలనేది ప్రభుత్వ ఉద్దేశమని వివరించారు.రైతు కుటుంబాలన్నింటికీ ప్రభుత్వ పథకాల ప్రయోజనాలు అందేలా "రైతన్నా మీ కోసం" కార్యక్రమాన్ని ప్రత్యేకంగా రూపొందించామని ఆయన తెలిపారు. గ్రామస్థాయిలో నేరుగా రైతు ఇంటికే వెళ్ళి అవగాహన కల్పించడమే ఈ కార్యక్రమం ముఖ్య ఉద్దేశమని, రైతు సమస్యలు ప్రభుత్వం దృష్టికి చేరేలా అంకితభావంతో పని చేస్తామని హామీ ఇచ్చారు.ఈకార్యక్రమంలో పాల్గొన్న వ్యవసాయశాఖ అధికారులు పంచసూత్రాల్లోని కీలక అంశాలను వివరించారు. ముఖ్యంగా 1. తక్కువ వ్యయంతో అధిక దిగుబడి పద్ధతులు. 2. ఆధునిక సాగు విధానాలు, డ్రిప్‌స్ప్రింక్లర్ టెక్నాలజీ, 3. నాణ్యమైన విత్తనాలు, ఎరువుల అందు బాటు 4. పంటలకు మార్కెట్ హామీ, ధరల స్థిరీక రణ, 5. రైతు భీమా, సహాయక పథకాల ప్రయో జనాలు, వీటి పై విపులంగా రైతులకు సూచనలు ఇచ్చారు.వర్క్‌షాప్‌లో పాల్గొన్న రైతులు ప్రభుత్వం తీసుకొచ్చిన కొత్త విధానాలపై సానుకూల స్పందన వ్యక్తం చేస్తూ, ఇలాంటి కార్యక్రమాలు తరచూ నిర్వహించాలని అభ్యర్థించారు. పంటల సమస్యలు, కొనుగోలు విధానాలు, పంట నష్ట పరిహారం, నీటి అందుబాటు వంటి అంశాల పై కూడా రైతులు తమ అభిప్రాయాలు వెల్లడించారు.ఈ కార్యక్రమంలో మండల ఎన్డీయే కూటమి నాయకులు, పార్టీ కార్యకర్తలు, రైతుసంఘం నాయకులు పెద్ద సంఖ్యలో రైతు సోదరులు పాల్గొని వర్క్‌షాప్‌ను విజయవంతం చేశారు. గ్రామస్థాయిలో రైతుల ఆర్థిక స్థితి మెరుగుపరచడం లక్ష్యంగా చేపట్టిన "రైతన్నా%ా% మీ కోసం" రైతుల్లో చైతన్యాన్ని పెంపొందిస్తోందని నిర్వాహకులు తెలిపారు.

## ఏపీలో ఎన్నికల హడావుడి.షెడ్యూల్ విడుదల



**అమరావతి, డిసెంబరు3 :** ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర సచివాలయ ఉద్యోగుల సంఘం ఎన్నికలు ఈ నెల 23వ తేదీన జరగనున్నాయి. ఏపీ సెక్రటేరియట్ ఉద్యోగుల సంఘం ఎన్నికల నిర్వహణపై అప్సా అధ్యక్షులు కాకర్ల వెంకటరామిరెడ్డి అధ్యక్షతన కార్యవర్గం ఇవాళ(బుధవారం) సమావేశమైంది. ఈ సమావేశంలో పలు కీలక నిర?యాలు తీసుకున్నారు.ఈ నెల 29వ తేదీతో ప్రస్తుత అప్సా అధ్యక్షుడు వెంకట్రామిరెడ్డి ప్యానెల్ పదవీ కాలం ముగియనుంది. ఈ క్రమంలో ఎన్నికలను ఈ నెల(డిసెంబరు) 23వ తేదీన నిర్వహించాలని అప్సా కార్యవర్గం నిర?యం తీసుకుంది. ఈ మేరకు ఎన్నికల షెడ్యూల్‌ను అప్సా కార్యవర్గం ప్రకటించింది. తొమ్మిది కేటగిరీలకు ఎన్నికలు జరగనున్నాయి. ఈ ఎన్నికల్లో సచివాలయం, అసెంబ్లీతో కలిపి 1200 మంది ఓటర్లు ఓటుహక్కు వినియోగించుకోనున్నారు.

## శ్రీశైలం దేవస్థానం మరో కీలక నిర్ణయం వారికి ఉచిత స్పర్శ దర్శనం



**నంద్యాల, డిసెంబరు3 :** శ్రీశైలం భ్రమరాంబ మల్లికార్జున స్వామి దేవస్థానం మరో కీలక నిర్ణయం తీసుకుంది. ఇరుముడి కలిగిన శివస్వాములకు మాత్రమే ఉచిత స్పర్శ దర్శనం కల్పించాలని నిర్ణయించింది. భక్తుల రద్దీ నేపథ్యంలో ఈనెల 7వ తేదీ వరకు సాధారణ భక్తులకు స్పర్శ దర్శనాన్ని రద్దు చేసింది దేవస్థానం. శివస్వాములకు మాత్రమే విడతల వారీగా స్పర్శదర్శనం కల్పించాలని నిర్ణయం తీసుకుంది. ఈనెల 7వ తేదీ వరకు సాధారణ భక్తులకు స్వామివారి అలంకార దర్శనానికి మాత్రమే అనుమతి ఇచ్చింది.ఆన్‌లైన్ ద్వారా భక్తులు భారీగా స్పర్శదర్శనం కోసం నమోదు చేసుకుంటున్నారు. భక్తులు భారీగా తరలివస్తుండటం, మరోవైపు శివస్వాములు కూడా మాల తీయడానికి ఆలయానికి పెద్ద సంఖ్యలో తరలి రావడంతో స్పర్శ దర్శనానికి సమయం పడుతోంది. ఈ క్రమంలోనే ఇరుముడి కలిగిన శివస్వాములకు మాత్రమే స్పర్శ దర్శనం కల్పించాలని దేవస్థానం నిర్ణయం తీసుకున్నట్లు తెలుస్తోంది.అయితే, భక్తులకు అల్పాహారాలు, తాగునీరు, తదితర వసతులను ఎప్పటికప్పుడు కల్పిస్తున్నారు. ఈ మేరకు ఆలయ అధికారులు ఏర్పాట్లను దగ్గరుండి పర్యవేక్షిస్తున్నారు.

# గైక్వాడ్, కోహ్లీ సెంచరీలు




కింగ్ విరాట్ కోహ్లీ (102) మరోసారి తన విశ్వరూపం ప్రదర్శించాడు. వరుసగా రెండో సెంచరీ సాధించాడు. యువ ఆటగాడు రుతురాజ్ గైక్వాడ్ (105) కూడా తొలి శతకంతో మెరిశాడు. ఈ ఇద్దరు ఆటగాళ్లు చెలరేగడంతో దక్షిణాఫ్రికాతో జరుగుతున్న రెండో వన్డేలో టీమిండియా భారీ స్కోరు సాధించింది. రాయ్‌పూర్‌లో జరుగుతున్న మ్యాచ్‌లో టాస్ గెలిచి బౌలింగ్ ఎంచుకున్న దక్షిణాఫ్రికాకు టీమిండియా బ్యాటర్లు చుక్కలు చూపించారు రాంచీలో జరిగిన తొలి వన్డేలో సెంచరీ చేసిన కింగ్ కోహ్లీ తన ఫామ్‌ను కొనసాగించి ఈ రోజు మరో సెంచరీ చేశాడు. 90 బంతుల్లో 7 ఫోర్లు, 2 సిక్స్‌లతో శతకం బాదాడు. కోహ్లీ కెరీర్‌లో ఇది 53వ వన్డే సెంచరీ. మరో ఎండ్‌లో గైక్వాడ్ (105) కూడా అద్భుత శతకం సాధించాడు. గైక్వాడ్ 77 బంతుల్లోనే సెంచరీ చేశాడు. 2 సిక్స్‌లు, 12 ఫోర్లు కొట్టాడు. కెరీర్‌లో తొలి సెంచరీ చేశాడు (అనంతరం యన్‌సెన్ బౌలింగ్‌లో అవుటయ్యాడు. కోహ్లీ, గైక్వాడ్ మూడో వికెట్‌కు 195 పరుగుల భారీ భాగస్వామ్యం నెలకొల్పారు.కోహ్లీ, గైక్వాడ్ అవుటైన తర్వాత టీమిండియా పరుగుల వేగం తగ్గిందికెప్టెన్ కేఎల్ రాహుల్ (66 నాటౌట్) మరో హాఫ్ సెంచరీ సాధించినప్పటికీ అనుకున్నంత భారీ స్కోరు రాలేదు. సుందర్ ఒక్క పరుగుకే అవుటయ్యాడు. జడేజా వేగంగా పరుగులు చేయలేకపోయాడు. దీంతో టీమిండియా నిర్ణీత 50 ఓవర్లలో ఐదు వికెట్లు కోల్పోయి 358 పరుగులు చేసింది. రుతురాజ్-విరాట్ జోడీ మూడో వికెట్‌కు అజేయంగా 156 బంతుల్లో 195 పరుగులు చేశాడు. ఇక చివరలో బ్యాటింగ్‌కు వచ్చిన కెప్టెన్ కేఎల్ రాహుల్ సైతం ధాటిగా బ్యాటింగ్ చేశాడు. దాంతో టీమిండియా భారీ స్కోర్‌ను చేయగలిగింది. కేఎల్ రాహుల్ 43 బంతుల్లో ఆరు ఫోర్లు, రెండు సిక్సర్ల సహాయంతో 66 పరుగులతో అజేయంగా నిలిచాడు. కేఎల్ రాహుల్‌కు ఆల్‌రౌండర్ రవీంద్ర జడేజా (24) సహకారం అందించాడు. దాంతో టీమిండియా నిర్ణీత 50 ఓవర్లలో ఐదు వికెట్ల నష్టానికి 358 పరుగుల భారీ స్కోర్ చేయగలిగింది. దక్షిణాఫ్రికా బౌలర్లలో మార్కో జాన్సెన్‌కు రెండు, బర్గర్, ఎన్గిడికి చెరో వికెట్ దక్కింది. ఇక వన్డేల్లో దక్షిణాఫ్రికాపై భారత్‌కు ఇది రెండో భారీ స్కోర్. 2010లో గ్వాలియర్ వన్డేలో మూడు వికెట్ల నష్టానికి 401 పరుగులు చేసింది.మూడు వన్డేల సిరీస్‌లో భాగంగా వన్డేలో టీమిండియా విజయం సాధించి 1-0 ఆధిక్యంలో ఉంది. ఈ రోజు మ్యాచ్‌లో కూడా గెలిస్తే ఈ సిరీస్‌ను టీమిండియా దక్కించుకుంటుంది

# 3 నెలల తర్వాత రీఎంట్రీ




సయ్యద్ ముస్తాక్ అలీ ట్రోఫీలో బరోడా జట్టు తరపున బరిలోకి దిగిన హార్దిక్ పాండ్యా, పంజాబ్ జట్టుపై తన ప్రతాపం చూపించాడు. కేవలం 42 బంతుల్లోనే అజేయంగా 77 పరుగులు (నాటౌట్) సాధించాడు. ఇందులో 7 ఫోర్లు, 4 భారీ సిక్సర్లు ఉన్నాయి. హార్దిక్ మెరుపు ఇన్నింగ్స్ కారణంగా బరోడా జట్టు 223 పరుగుల భారీ లక్ష్యాన్ని మరో 5 బంతులు మిగిలి ఉండగానే ఛేదించి 7 వికెట్ల తేడాతో ఘనవిజయం సాధించింది. టీమిండియా స్టార్ ఆల్ రౌండర్ హార్దిక్ పాండ్యా మైదానంలోకి అడుగుపెట్టడమే ఆలస్యం.. తనదైన శైలిలో రికార్డుల మోత మోగించాడు. గాయం కారణంగా కొంతకాలం ఆటకు దూరంగా ఉన్న హార్దిక్, సయ్యద్ ముస్తాక్ అలీ ట్రోఫీ ద్వారా రీఎంట్రీ ఇచ్చి బ్యాటింగ్‌లో విధ్వంసం సృష్టించాడు. ఈ క్రమంలో టీమిండియా మాజీ కెప్టెన్ ఎంఎస్ ధోని పేరిట ఉన్న ఒక అరుదైన రికార్డులో హార్దిక్ చోటు సంపాదించాడు.రికార్డు వివరాలు.టి20 క్రికెట్ చరిత్రలో 'సెంచరీ లేకుండానే 300కు పైగా సిక్సర్లు' బాదిన భారతీయ క్రికెటర్ల జాబితాలో హార్దిక్ పాండ్యా చేరాడు. ఇప్పటివరకు ఈ ఘనత సాధించిన ఏకైక భారతీయ క్రికెటర్ ఎంఎస్ ధోని మాత్రమే. ఇప్పుడు హార్దిక్ పాండ్యా ఆ జాబితాలో చేరిన రెండో భారతీయుడిగా రికార్డు సృష్టించాడుఎంఎస్ ధోని: ఇప్పటివరకు టీ20లలో 300కు పైగా సిక్సర్లు కొట్టిన ధోని అత్యధిక వ్యక్తిగత స్కోరు 84 పరుగులు మాత్రమే (సెంచరీ లేదు).రాంచీలో చెత్త ఆట.. కట్‌చేస్తే.. 2వ వన్డే నుంచి ముగ్గురు ఔ12 బంతుల్లో హాఫ్ సెంచరీ.. 32 బంతుల్లో సెంచరీ.. అభిషేక్ బీభత్సంం హార్దిక్ పాండ్యా: తాజాగా బరోడా తరపున పంజాబ్‌పై ఆడిన ఇన్నింగ్స్‌లో 4 సిక్సర్లు బాదడం ద్వారా హార్దిక్ తన టి20 కెరీర్‌లో 300 సిక్సర్ల మైలురాయిని దాటాడు. హార్దిక్ టీ20 అత్యధిక స్కోరు కూడా సెంచరీ కంటే తక్కువే కావడం విశేషం.హార్దిక్ రీఎంట్రీ ఇన్నింగ్స్.సయ్యద్ ముస్తాక్ అలీ ట్రోఫీలో బరోడా జట్టు తరపున బరిలోకి దిగిన హార్దిక్ పాండ్యా, పంజాబ్ జట్టుపై తన ప్రతాపం చూపించాడు. కేవలం 42 బంతుల్లోనే అజేయంగా 77 పరుగులు (నాటౌట్) సాధించాడు. ఇందులో 7 ఫోర్లు, 4 భారీ సిక్సర్లు ఉన్నాయి. హార్దిక్ మెరుపు ఇన్నింగ్స్ కారణంగా బరోడా జట్టు 223 పరుగుల భారీ లక్ష్యాన్ని మరో 5 బంతులు మిగిలి ఉండగానే ఛేదించి 7 వికెట్ల తేడాతో ఘనవిజయం సాధించింది. దక్షిణా ఫ్రికాతో జరగబోయే టీ20 సిరీస్‌కు ముందు హార్దిక్ పాండ్యా ఇలాంటి ఫామ్‌లో ఉండటం భారత జట్టుకు శుభపరిణామం. బౌలింగ్‌లో కాస్త తడబడినప్పటికీ, బ్యాటింగ్‌లో ఫినిషర్‌గా తన సత్తాను మరోసారి చాటాడు.

# యువ ఆటగాళ్లు కాదు రో-కోనే దిక్కు: మహ్మద్ కైఫ్




రాయ్‌పూర్ వేదికగా టీమిండియా-సౌతాఫ్రికా మధ్య రెండో వన్డే మరికొన్ని గంటల్లో ప్రారంభం కానుంది. తొలి వన్డేలో రో-కో అద్భుత ప్రదర్శనతో 17 పరుగుల తేడాతో విజయం సాధించిన భారత్.. ఈ మ్యాచ్‌తో సిరీస్ పట్టేయాలని చూస్తోంది. ఈ నేపథ్యంలో మాజీ క్రికెటర్ మహ్మద్ కైఫ్ కీలక వ్యాఖ్యలు చేశాడు.'విరాట్ కోహ్లీ, రోహిత్ శర్మ పరుగు లు చేయకుండా పెవిలియన్ చేరితే మ్యాచ్ కచ్చితంగా ఓడిపోయేది. భారత జట్టు 300కి పైగా పరుగులు చేయలేకపోతే.. సౌతాఫ్రికా విజయం సాధించి ఉండేది అనే దాంట్లో సందేహమే లేదు. టీమిండియా గెలవాలంటే.. రో-కో రాణించాలన్న విషయం స్పష్టమైంది. ఇప్పుడంతా యువ క్రికెటర్లపై చర్చ జరుగుతోంది. జట్టులో వారికి పెద్ద సంఖ్యలో చోటు కల్పిస్తున్నారు. కానీ వారంతా కలిసి 200 పరుగులు కూడా చేయలేకపోతున్నారు. చివరికి టీమిండియాకు రోహిత్ శర్మ, విరాట్ కోహ్లీనే దిక్కయ్యారు' అని కైఫ్ విశ్లేషించాడు.సంబంధం ఉందివిరాట్ సెం చరీకి, టీమిండియా విజయానికి సంబంధం ఉంది. అతడు ఏడు సిక్స్‌లు బాదితే, రోహిత్ మూడు సిక్సులు కొట్టాడు. వారు సిడ్నీలో చేసినట్లుగానే రాంచీలోనూ భాగస్వామ్యం నెలకొల్పారు. ప్రస్తుతం టీమిండియా పరిస్థితి బాగాలేదు. సౌతాఫ్రికా చేతిలో టెస్ట్ సిరీస్ ఓటమి తర్వాత, రాంచీ వన్డేలో విజయం ఊరట కలిగించేదే. ప్రస్తుతం కోహ్లీకి 37, రోహిత్‌కు 38 ఏళ్లు. వారు పరుగులు చేయకుండా ఉండి ఉంటే.. సౌతాఫ్రికా సునాయసంగా రాంచీ వన్డేలో గెలిచి ఉండేది' అని కైఫ్ వివరించాడు.

# బీవోఎం షేర్లకు భలే గిరాకీ




ప్రభుత్వ రంగ బ్యాంకింగ్ సంస్థ బ్యాంక్ ఆఫ్ మహారాష్ట్ర (బీవోఎం) షేర్లకు మదుపరుల నుంచి విశేష స్పందన లభించింది. ఆఫర్ ఫర్ సేల్ (ఓఎఫ్ఎస్)లో భాగంగా మంగళవారం ఉదయం నాన్-రిటైల్ ఇన్వెస్టర్ల కోసం ఒక్కో షేర్‌ను రూ.54 ధరతో 38,45,77,748 (దాదాపు 38.46 కోట్లు) షేర్లను కేంద్ర ప్రభుత్వం అమ్మకానికి పెట్టింది. అయితే తొలిరోజే ఏకంగా 407 శాతం (4.07 రెట్లు) అధికంగా సబ్‌స్క్రైబ్ అయ్యింది. దీంతో బేస్ ఆఫర్‌కు అదనంగా మరింత వాటాను విక్రయానికి తీసుకురావాలని మోదీ సర్కారు నిర్ణయించింది. ఈ క్రమంలోనే సుమారు మరో 8 కోట్ల షేర్లను సేల్‌కు జత చేశారు. వీటికి బుధవారం రిటైల్ ఇన్వెస్టర్లు బిడ్లను దాఖలు చేయవచ్చు. ఈ మేరకు దీపం కార్యదర్శి అరుణిష్ చావ్లా 'ఎక్స్'లో పేర్కొన్నారు. కాగా, తొలుత అమ్మకానికి పెట్టిన వాటా బ్యాంక్ పెయిడ్ అప్ ఈక్విటీ షేర్ క్యాపిటల్‌లో 5 శాతానికి సమానం.దీనికి మరొక్క శాతం (7,69,15,549) షేర్లు కలిశాయిప్పుడు. దీంతో 6 శాతానికి సమానమైన 46.14 కోట్లకుపైగా షేర్లు ఈ ఓఎఫ్ఎస్ ద్వారా కేంద్రం అమ్మినైట్టెంది. తద్వారా దాదాపు రూ.2,492 కోట్లు ఖజానాకు చేరుతున్నాయి. ఇక సోమవారం బీఎస్ఈ ట్రేడింగ్‌లో బీవోఎం షేర్ రూ.57.66 వద్ద ముగిసింది. అయినప్పటికీ దీనిపై 6.34 శాతం రాయితీతో రూ.54 ఫ్లోర్ ప్రైస్‌కే బ్యాంక్ షేర్‌ను కేంద్రం అమ్మకానికి పెట్టింది. కాగా, పుణె కేంద్రంగా నడుస్తున్న బీవోఎంలో కేంద్ర ప్రభుత్వానికి ప్రస్తుతం 79.60 శాతం వాటా ఉన్నది. అయితే ఈ విక్రయంతో సర్కారు వాటా 75 శాతం దిగువకు పడిపోతున్నది. తద్వారా క్యాపిటల్ మార్కెట్ రెగ్యులేటర్ సెబీ.. దేశీయ స్టాక్ మార్కెట్లలో నమోదైన సంస్థల కోసం పెట్టిన మినిమం పబ్లిక్ షేర్‌హోల్డింగ్ నిబంధన 25 శాతాన్ని బీవోఎం అందుకున్నట్టవుతున్నది.

# ఇంట్రాడేలో రూ.90కి డాలర్-రూపీ మారకం



ముంబై: దేశీయ కరెన్సీ సరికొత్త జీవితకాల కనిష్ఠ స్థాయికి పతనమైంది. ఫారెక్స్ మార్కెట్లో డాలర్‌తో రూపాయి మారకం విలువ ఒక దశలో 47 పైసలు క్షీణించి తొలిసారిగా రూ.90 మైలురాయికి చేరింది. చివరికి 43 పైసల నష్టంతో రూ.89.96 వద్ద ముగిసింది. ఇది ఆల్‌టైమ్ కనిష్ఠ ముగింపు కూడా. అంతర్జాతీయంగా డాలర్ బలపడటం, దిగుమతిదారుల నుంచి అమెరికన్ కరెన్సీకి డిమాండ్ పెరగడం, ఈక్విటీ మార్కెట్ నుంచి విదేశీ పెట్టుబడులు తరలిపోతుండటం, స్పెక్యులేషన్ ట్రేడర్ల షార్ట్ కవరింగ్ మన కరెన్సీపై ఒత్తిడి పెంచాయని ఫారెక్స్ వర్గాలు తెలిపాయి. అమెరికా-భారత్ మధ్య వాణిజ్య ఒప్పందం జాప్యమవుతుండటం, వాణిజ్య లోటు ఆందోళనలు కూడా ఇందుకు మరో కారణమని వారన్నారు. ఈ ఏడాదిలో రూపాయి విలువ 5 శాతం మేర క్షీణించింది. ఆసియాలోకెల్లా అత్యధికంగా నష్టపోయిన కరెన్సీ మనదే.మున్ముందు మరింత క్షీణత"డాలర్-రూపీ ఎక్స్ఛేంజ్ రేటుకు రూ.90 ప్రధాన నిరోధక స్థాయిగా ఉండనుంది. ఒకవేళ ఈ స్థాయిని కూడా అధిగమిస్తే, ఎక్స్ఛేంజ్ రేటు రూ.91 లేదా ఆపై దిశగా పయనించవచ్చు"ని కోటక్ సెక్యూరిటీస్ కమోడిటీ అండ్ కరెన్సీ విభాగ అధిపతి అనింద్య బెనర్జీ అభిప్రాయపడ్డారు. ప్రస్తుత తరుణంలో రూపాయిని ఆదుకునేందుకు ఫారెక్స్ కార్యకలపాల్లో ఆర్‌బీఐ జోక్యం చేసుకోవాలని, లేదంటే కరెన్సీ విలువ మరింత పతనం కావచ్చని, అది మారకం విలువలో తీవ్ర హెచ్చుతగ్గులకు కూడా దారితీయవచ్చని ఆయన పేర్కొన్నారు. కాగా, ఫెడ్ రేట్ల తగ్గింపు అవకాశాలు, ఆర్‌బీఐ జోక్యంతో రూపాయికి మద్దతు లభించవచ్చని, మున్ముందు సెషన్లలో డాలర్-రూపీ ఎక్స్ఛేంజ్ రేటు రూ.89.60-90.20 శ్రేణిలో కదలాడవచ్చని మిరే అసెట్ షేర్‌ఖాన్ రీసెర్చ్ అనలిస్ట్ అనూజ్ చౌదరి అన్నారు.78 ఏళ్ల స్వతంత్ర భారతంలో రూ.3.30 నుంచి రూ.90 వరకు..భారత్‌కు స్వాతంత్ర్యం వచ్చిన ఏడాది (1947)లో రూ.3.3గా ఉన్న డాలర్-రూపాయి మారకం విలువ.. 1990 దశకం వరకు చాలా నెమ్మదిగానే తగ్గుతూ వచ్చింది. మాజీ ప్రధాని పీవీ నర్సింహారావు హయాంలో (1991) తొలి తరం ఆర్థిక సంస్కరణలు చేపట్టినప్పటి నుంచి రూపాయి విలువ వేగంగా కరుగుతూ వచ్చింది. నరేంద్ర మోదీ తొలిసారి అధికారంలోకి వచ్చిన 2014లో రూ.62 స్థాయిలో ఉన్న రూపా యి మారకం విలువ.. గడిచిన 11 ఏళ్లలో మరింత వేగంగా క్షీణిస్తూ వచ్చింది. ఏటేటా పెరుగుతూ వస్తున్న వాణిజ్య లోటు, ముడి చమురు, పసిడి సహా పలు దిగుమతులపై ఆధారం పెరగడం, అధిక ధరలు వంటి అంశాలు ఇందుకు కారణమయ్యాయి.

# రూపాయి రికార్డు పతనం సూచీలకు భారీ నష్టాలు




విదేశీ మదుపర్లు రూ.1, 171 కోట్ల విలువైన షేర్లను అమ్మేయడంతో ఇన్వెస్టర్లు అప్రమత్తమయ్యారు. అలాగే ఆర్బీఐ వడ్డీ రేట్ల కోత ఇప్పట్లో ఉండదనే అంచనాలు, అంతర్జాతీయంగా ప్రతికూల సంకేతాలు, క్రూడ్ ఆయిల్ ధరలు పెరగడం సూచీలను వెనక్కి లాగాయి.డాలర్‌తో పోల్చుకుంటే రూపాయి మారకం విలువ (రూ.90) రికార్డు కనిష్టానికి పడిపోవడం మదుపర్లను కలవరపెట్టింది. దీంతో సూచీలకు వరుసగా రెండో రోజు కూడా నష్టాలు తప్పలేదు. రోజంతా సూచీలు నష్టాల బాటలోనే సాగాయి. సోమవారం విదేశీ మదుపర్లు రూ.1, 171 కోట్ల విలువైన షేర్లను అమ్మేయడంతో ఇన్వెస్టర్లు అప్రమత్తమయ్యారు. అలాగే ఆర్బీఐ వడ్డీ రేట్ల కోత ఇప్పట్లో ఉండదనే అంచనాలు, అంతర్జాతీయంగా ప్రతికూల సంకేతాలు, క్రూడ్ ఆయిల్ ధరలు పెరగడం సూచీలను వెనక్కి లాగాయి. దీంతో ఈ రోజు సెన్సెక్స్, నిఫ్టీ నష్టాలతో రోజును ముగించాయి. .గత సెషన్ ముగింపు (85, 6416)తో పోల్చుకుంటే మంగళవారం ఉదయం దాదాపు 300 పాం ఇంట్ల నష్టంతో మొదలైన సెన్సెక్స్ రోజంతా నష్టాల్లోనే కదలాడింది. మధ్యాహ్నం తర్వాత ఆ నష్టాలు మరింత పెరిగాయి. నెగిటివ్ వార్తల కారణంగా చివర్లో అమ్మకాలు పెరగడంతో సెన్సెక్స్ భారీగా ఒది. చివరకు సెన్సెక్స్ 503 పాయింట్ల నష్టంతో 85, 138 వద్ద రోజును ముగించింది. మరో వైపు నిఫ్టీ కూడా సెన్సెక్స్ బాటలోనే కదలాడింది. చివరకు 143 పాయింట్ల నష్టంతో 26, 032 వద్ద స్థిరపడింది .ఆసియన్ పెయింట్స్, హిటాచీ ఎనర్జీ, మదర్సన్, వోడాఫోన్ ఐడియా, గ్లెన్‌మార్క్ మొదలైన షేర్లు లాభాలు ఆర్జించాయి ఇండియన్ బ్యాంక్, నవుమా హెల్త్‌కేర్, ఎన్‌బీసీసీ, జేఎస్‌డబ్ల్యూ ఎనర్జీ, అదానీ ఎనర్జీ మొదలైన షేర్లు నష్టాలను మూటగట్టుకున్నాయి. నిఫ్టీ మిడ్ క్యాప్ ఇండెక్స్ 132 పాయింట్లు నష్టపోయింది. బ్యాంక్ నిఫ్టీ 407 పాయింట్లు కోల్పోయింది. డాలర్‌తో పోల్చుకుంటే రూపాయి మారకం విలువ 89.87గా ఉంది.

# తెలుగు అర్థంకాదని నా గురించి చాలా సార్లు తప్పుగా మాట్లాడారు



జబర్దస్త్ షో ద్వారా పాపులర్ అయిన వారిలో సుడిగాలి సుదీర్ ఒకరు. కమెడియన్ గా ఎంతో క్రేజ్ తెచ్చుకున్న సుడిగాలి సుధీర్. ఇప్పుడు హీరోగా సినిమాలు చేస్తున్నాడు. ప్రస్తుతం సుధీర్ నటిస్తున్న సినిమా గోట్. తాజాగా ఈ సినిమా నుంచి టీజర్ ను విడుదల చేశారు. ఈ సందర్భంగా చిత్రయూనిట్ ప్రెస్ మీట్ ఏర్పాటు చేశారు. ఈ ప్రెస్ మీట్ కు హీరోయిన్, నీరంతా హాజరయ్యారు. ప్రొడ్యూసర్ చంద్ర శేఖర్ మాట్లాడుతూ.. "సోషల్ మీడియా ద్వారా టీజర్ రిలీజ్ చేసిన దిల్ రాజు గారికి థాంక్స్. నా రెండు సినిమాలకు మంచి రివ్యూస్ వచ్చాయి. అద్భుతం, టెనెంట్‌ను బాగా ఆదరించారు. రివ్యూల వల్ల సినిమా మేకర్స్‌లో బాధ్యత పెరుగుతుంది. రివ్యూవర్లు మీరు ఇలాగే ఉండండి.. కొన్ని డిస్ట్రబెన్సెస్ వల్ల సినిమాను మధ్యలో కొద్ది రోజులు ఆపి మళ్లీ చేశాం. సెకండాఫ్ కథ సెట్ కాకపోవటం, గతంలో ఉన్న దర్శకుడు ప్రయత్నించిన సెట్ కాలేదు ముందున్న టీమ్ కలిసి వర్క్ చేయలేదు. అందుకే ఆ టీమ్‌ను మార్చి%ొ% కొత్త వారితో వర్క్ చేశాను కొత్త టీమ చాలా కష్టపడి సినిమాను పూర్తి చేసింది అని చెప్పుకొచ్చాడు నిర్మత.అలాగే కళామతల్లే ఈ సినిమాను పూర్తి చేయించుకుంది. దివ్యభారతి ఈ సినిమాను ఒప్పుకోవటమే పెద్ద విషయం.. డేట్స్ సరిగా వాడకపోయినా%ొ% ఆమె ఎప్పుడూ ఏమీ అనలేదు.. దివ్యభారతికి జరిగిన ఇబ్బందికి స్టేజ్ మీద సారి చెప్పాడు నిర్మాత. మ్యూజిక్ విషయంలో మణిశర్మ గారు చాలా హెల్ప్ చేశారు. మా పరిస్థితి చూసి ఆయన తక్కువ పేమెంట్ తీసుకున్నారు త్వరలోనే సినిమాను రిలీజ్ చేసేందుకు ప్లాన్ చేస్తున్నాం అన్నారు నిర్మత.. హీరోయిన్ దివ్య భారతి మాట్లాడుతూ.. తమిళ్‌లో బ్యాచిలర్ ఎంత మంది డెబ్యూనో తెలుగులో గోట్ కూడా లాంటి మూవీ అవుతుంది అనుకున్నా%ొ% అందుకే ఓకే చెప్పా.. సుదీర్ గారు మల్టీటాలెంటెడ్ యాక్టర్. ఆయన జర్నీ ఇన్‌స్పైరింగ్, ప్రొడ్యూసర్స్ సినిమాకు సంబంధించి ప్రతీ డిటైలింగ్‌ను జాగ్రత్తగా చూసుకున్నారు అని చెప్పుకొచ్చింది.అలాగే ఆమె మాట్లాడుతూ.. నా సెల్ఫ్ రెస్పెక్ట్ కోసం నేను నిలబడ్డాను.. అందుకే దర్శకుడు ఇబ్బంది పెట్టడం గురించి ట్వీట్ చేశాను. అందులో సుధీర్ గురించి ఎందుకు మాట్లాడాల్సి వచ్చింది అంటే.. ఆయన చేస్తున్న పాన్ వరల్డ్ సినిమా లో నన్ను ఐటమ్ సాంగ్ చేయమని అడిగారు. అప్పటికే ఇష్యూ ఉన్నప్పుడు కావాలని నన్ను మళ్లీ మళ్లీ పోక్ చేయటం నాకు నచ్చలేదు. సినిమా స్టార్టింగ్‌లోనూ కూడా నాకు తెలుగు అర్థం కాదని చాలా సార్లు తప్పుగా మాట్లాడారు. వ్యక్తిగతంగా దర్శకుడు, హీరోతో నాకు ఎలాంటి ఇబ్బంది లేదు. కామెడీ జానర్ కావటంతో ఫస్ట్ టైమ్ కదా అని ట్రై చేయాలి అన్న ఉద్దేశంతో ఈ సినిమాకు ఓకే చెప్పా.. అప్పటికి దర్శకుడి గురించి, సుధీర్ గురించి ఏం తెలియదు. సెట్‌లో ఉదయం నుంచి సాయంత్రం వరకు ఊరికే కూర్చోబెట్టేవారు. డైరెక్టర్ మైక్‌లో ఒక షాట్ తరువాత ఈ అమ్మాయిని ఎంత అందంగా చూపించాలి అనుకున్న అందంగా కనిపించటం లేదు అన్నారు. దర్శకుడు కాన్ఫిడెన్స్ ఇవ్వకపోతే వర్క్ బాగుండదు కానీ అవన్నీ నేను పట్టించుకోలేదు. వాళ్లు సోషల్ మీడియాలో కామెంట్ చేయటం వల్లే నేను బయటకు రావాల్సి వచ్చింది అని చెప్పుకొచ్చింది దివ్యభారతి.

# సీరియల్‌లో సింపుల్ లుక్స్ బయట మాత్రం బీభత్సం భయ్యా

బుల్లితెర ప్రేక్షకులను విపరీతంగా ఆక్టటుకున్న సీరియల్ గుప్పెడంత మనసు. కార్తీక దీపం తర్వాత ఆ స్థాయిలో టీఆర్పీ సొంతం చేసుకున్న ధారవాహిక ఇదే. ఇందులో రిషి, వసుధార పాత్రలకు స్పెషల్ ఫ్యాన్ బేస్ ఉందన్న సంగతి తెలిసిందే.. 2020లో ప్రారంభమైన ఈ సీరియల్ అతి తక్కువ సమయంలోనే తెలుగు ప్రేక్షకులను మెప్పించి టాప్ స్థానంలో దూసుకుపోయింది.బుల్లితెర ప్రేక్షకులను విపరీతంగా ఆక్టటుకున్న సీరియల్ గుప్పెడంత మనసు. కార్తీక దీపం తర్వాత ఆ స్థాయిలో టీఆర్పీ సొంతం చేసుకున్న ధారవాహిక ఇదే. ఇందులో రిషి, వసుధార పాత్రలకు స్పెషల్ ఫ్యాన్ బేస్ ఉందన్న సంగతి తెలిసిందే.బుల్లితెర ప్రేక్షకులను విపరీతంగా ఆక్టటుకున్న సీరియల్ గుప్పెడంత మనసు. కార్తీక దీపం తర్వాత ఆ స్థాయిలో టీఆర్పీ సొంతం చేసుకున్న ధారవాహిక ఇదే. ఇందులో రిషి, వసుధార పాత్రలకు స్పెషల్ ఫ్యాన్ బేస్ ఉందన్న సంగతి తెలిసిందే.2020లో ప్రారంభమైన ఈ సీరియల్ అతి తక్కువ సమయంలోనే తెలుగు ప్రేక్షకులను మెప్పించి టాప్ స్థానంలో దూసుకుపోయింది. మహేంద్ర, జగతి మేడమ్, దేవయాని పాత్రలకు కూడా అభిమానులు ఉన్నారంటే ఈ సీరియల్ వ చ్చి న రెస్పాన్స్ ఏ స్థాయిలో ఉందో చెప్పక్కర్లే దు.2020లో ప్రారంభమైన ఈ సీరియల్ అతి తక్కువ సమయంలోనే తెలుగు ప్రేక్షకులను మెప్పించి టాప్ స్థానంలో దూసుకుపోయింది. మహేంద్ర, జగతి మేడమ్, దేవయాని పాత్రలకు కూడా అభిమానులు ఉన్నారంటే ఈ సీరియల్ కు వచ్చిన రెస్పాన్స్ ఏ స్థాయిలో ఉందో చెప్పక్కర్లేదు.రిషి పాత్రలో కన్నడ నటుడు ముఖేష్ గౌడ నటించగా. వసుధార పాత్రలో రక్షా గౌడ నటించింది. వీరిద్దరి జోడికి యూత్ ఫాలోయింగ్ ఎక్కువే. అయితే ఇందులో అందం, అమాయకత్వం, తెలివైన అమ్మాయిగా ఇలా అన్ని రకాలుగా తెలుగు ప్రేక్షకులకు తెగ నచ్చేసింది వసూధార.రిషి పాత్రలో కన్నడ నటుడు ముఖేష్ గౌడ నటించగా.. వసుధార పాత్రలో రక్షా గౌడ నటించింది. వీరిద్దరి జోడికి యూత్ ఫాలోయింగ్ ఎక్కువే. అయితే ఇందులో అందం, అమాయకత్వం, తెలివైన అమ్మాయిగా ఇలా అన్ని రకాలుగా తెలుగు ప్రేక్షకులకు తెగ నచ్చేసింది వసూధార.ఇటీవలే ఈ సీరియల్ కు శుభం కార్డ్ పడిన సంగతి తెలిసిందే. వసుధార పాత్రతో తెలుగు ప్రేక్షకులకు దగ్గరైన రక్షా గౌడ.. ఆ సీరియల్లో పంజాబీ డ్రెస్సులు, చీరకట్టులో ఎంతో పద్ధతిగా కనిపించింది.ఇటీవలే ఈ సీరియల్ కు శుభం కార్డ్ పడిన సంగతి తెలిసిందే. వసుధార పాత్రతో తెలుగు ప్రేక్షకులకు దగ్గరైన రక్షా గౌడ.. ఆ సీరియల్లో పంజాబీ డ్రెస్సులు, చీరకట్టులో ఎంతో పద్ధతిగా కనిపించింది.కానీ సోషల్ మీడియాలో ఈ అమ్మడు చాలా డిఫరెంట్. మోడ్రన్ డ్రెస్సులలో గ్లామర్ షో నెట్టింట ఫాలోవర్లను కట్టిపడేస్తుంది. తాజాగా వసుధార క్రేజీ ఫోటోస్ ఇన్ స్టాలో వైరలవుతున్నాయి.కానీ సోషల్ మీడియాలో ఈ అమ్మడు చాలా డిఫరెంట్. మోడ్రన్ డ్రెస్సులలో గ్లామర్ షో నెట్టింట ఫాలోవర్లను కట్టిపడేస్తుంది. తాజాగా వసుధార క్రేజీ ఫోటోస్ ఇన్ స్టాలో వైరలవుతున్నాయి.



# ఓటింగ్‌లో తుక్కురేగ్గొడుతోన్న తనూజ



బిగ్ బాస్ తెలుగు సీజన్ 9 దాదాపు తుది దశకు చేరుకుంది. సెప్టెంబర్ 07న అట్టహాసంగా ప్రారంభమైన ఈ రియాల్టీ షో ఇప్పటికే 13 వారానికి చేరుకుంది. అంటే మరో రెండు వారాల్లో ఈ షోకు ఎండ్ కార్డ్ పడనుంది. దీంతో ఈసారి టాప్- 5 కంటెస్టెంట్స్ ఎవరు? గ్రాండ్ ఫినాలేకి ఎవరెవరు వెళతారు? బిగ్ బాస్ కప్పు ఎవరు కొడతారన్న దానిపై సోషల్ మీడియాలో తీవ్ర చర్చ జరుగుతోంది. ప్రస్తుతం బిగ్ బాస్ హౌస్ లో 8 మంది కంటెస్టెంట్స్ ఉన్నారు. ఈ నేపథ్యంలో టాప్-6 కంటెస్టెంట్ తో గ్రాండ్ ఫినాలే నిర్వహిస్తారా? లేక టాప్-5ను ఎంపిక చేసుకుంటారన్నది కూడా ఆసక్తికరంగా సాగుతోంది. అలాగే ఈ వారం ఎలిమినేట్ ఎవ్వరనేది కూడా క్యూరియాసిటీని క్రియేట్ చేస్తోంది. 13వ వారం ఎలిమినేషన్స్ కు సంబంధించి ఆరుగురు కంటెస్టెంట్లు నామినేషన్స్ లో నిలిచారు. తనూజ, భరణి, రీతూ చౌదరీ, డీమాన్ పవన్, సుమన్ శెట్టి, సంజనా ఈ వారం నామినేట్ అయిన వారిలో ఉన్నారు. ఇమ్మాన్యుయెల్, కళ్యాణ్ ఈ వారం సేఫ్‌లో ఉన్నారు. ఇక నామినేషన్‌లో ఉన్న వారికి పడుతున్న ఓటింగ్ ఇప్పుడు ఆసక్తికరంగా మారింది.ఇప్పటివరకు నమోదైన ఓట్ల లెక్కను ఒక్కసారి పరిశీలిస్తే.. తనూజ మళ్లీ అత్యధిక ఓటింగ్ శాతంతో టాప్‌లో దూసుకుపోతుంది. కల్యాణ్ నామినేషన్స్ లో లేకపోవడంతో అతనికి పడాల్సిన ఓట్లు కూడా తనూజకు పోల్ అవుతున్నాయి. కాబట్టి ఇతర కంటెస్టెంట్లకు ఆమె అందనంత ఎత్తులో ఉంది. ఇక తనూజ తర్వాతి స్థానంలో రీతూ చౌదరి ఉంది. తనూజతో పోల్చితే సగం ఓటింగ్ శాతమే ఉన్నా, రెండో స్థానంలో ఉండడం రీతూకు అడ్వాంటేజ్ గా మారింది. ఆశ్చర్యకరమైన విషయమేమిటంటే.. టాప్ 3లో సంజనా ఉంది. ముఖ్యంగా గతవారం వీకెండ్ ఎపిసోడ్ సంజానా ఓటింగ్ ను అమాంతం పెంచేసింది నాలుగో స్థానంలో భరణి ఉన్నాడు.

# ది రాజా సాబ్' మూవీ రన్ టైమ్ ఫిక్స్





పాన్ ఇండియా సూపర్ స్టార్ ప్రభాస్ నటించిన లేటెస్ట్ సినిమా ది రాజా సాబ్. సలార్, కల్కి వంటి బ్యాక్ టు బ్యాక్ హిట్స్ తర్వాత డార్లింగ్ నటిస్తోన్న ఈ చిత్రం పై భారీ అంచనాలు ఉన్నాయి. మారుతి తెరకెక్కిస్తోన్న ఈ హారర్ థ్రిల్లర్ కామెడీలో ఏకంగా ముగ్గురు హీరోయిన్లు నటిస్తున్నారు. మాళవికా మోహనన్, నిధి అగర్వాల్, రిద్ధి కుమార్ ప్రభాస్ తో రొమాన్స్ చేయనున్నారు. అలాగే బాలీవుడ్ స్టార్ సంజయ్ దత్ మరో కీలక పాత్రలో కనిపించనున్నాడు. ఇప్పటికే ఈ మూవీ నుంచి రిలీజైన పోస్టర్స్, టీజర్స్, సాంగ్స్ అభిమానులను విపరీతంగా ఆకట్టుకున్నాయి. సినిమా షూటింగ్ కూడా పూర్తయ్యింది. ప్రస్తుతం పోస్ట్ ప్రొడక్షన్ పనులు జరుపుకొంటోన్న ది రాజా సాబ్ వచ్చే ఏడాది సంక్రాంతికి (2026 జనవరి 9న ) ప్రేక్షకుల ముందుకు రానుంది. రిలీజ్ టైమ్ దగ్గర పడుతుండడంతో ది రాజా సాబ్ మూవీ నుంచి మరో క్రేజీ అప్డేట్ వచ్చింది. అదేంటంటే..ఇటీవల కాలంలో ప్రభాస్ నటించిన సినిమాలన్నీ రన్ టైమ్ దాదాపు 3గంటలపైనే ఉన్నాయి . అదే సమయంలో డైరెక్టర్ తీసిన సినిమాలు మాత్రం తక్కువ నిడివితోనే ఉంటాయి. ఈ క్రమంలో ప్రభాస్ సినిమా రన్ టైమ్ ఎంతోనని తెలుసుకునేందుకు చాలా మంది ఎదురుచూస్తున్నారు. తాజాగా దీనిపై ఒక క్లారిటీ వచ్చింది. 'ది రాజా సాబ్'కు సంబంధించి అమెరికాలో అడ్వాన్స్ బుకింగ్స్ ఓపెన్ అయ్యాయి. ఈ క్రమంలో భారీ రన్‌టైమ్‌తో ఈ మూవీని విడుదల చేస్తున్నారు. టికెట్ బుకింగ్ ప్రకారం ది రాజా సాబ్ మూవీ రన్‌టైమ్ సుమారు 3 గంటలా 14 నిమిషాలుగా కనిపిస్తోంది. మొత్తానికి ప్రభాస్ గత సినిమల్లాగే ది రాజా సాబ్ కూడా భారీ రన్ టైమ్ తో ఉందన్నమాట.

# ప్రభాస్ కోసం కథ రెడీ చేసి ఎన్టీఆర్‌తో మూవీ



టాలీవుడ్ లో చాలా మంది హీరోలు ఎన్నో సూపర్ హిట్ సినిమాలను మిస్ చేసుకున్నారు. కథ నచ్చక కొంతమంది ఆ సినిమాలను వదులుంటే మరోకొంతమంది అనుకోని కారణాల వల్ల సినిమాలను మిస్ చేసుకున్న వారు కూడా ఉన్నారు. అలాగే దర్శకులు కూడా ఓ హీరో కోసం రాసుకున్న కథతో మరో హీరోతో సినిమాలు చేస్తుంటారు. ఇదిలా ఉంటే ఓ స్టార్ డైరెక్టర్ ప్రభాస్ తో చేయాల్సిన సినిమాను ఎన్టీఆర్ తో చేశానని చెప్పారు. ప్రస్తుతం ప్రభాస్, ఎన్టీఆర్ ఇద్దరూ పాన్ ఇండియా స్టార్స్ గా దూసుకుపోతున్నారు. ఇద్దరికీ విపరీతమైన ఫ్యాన్ బేస్ ఉంది. బాహుబలి దగ్గర నుంచి ప్రభాస్ పాన్ ఇండియా స్టార్ గా రాణిస్తుంటే.. ఆర్ఆర్ఆర్ దగ్గర నుంచి ఎన్టీఆర్ పాన్ ఇండియా హీరోగా దూసుకుపోతున్నారు. అయితే తాజాగా ఓ దర్శకుడు మాట్లాడుతూ.. ప్రభాస్ కోసం రెడీ చేసిన కథతో ఎన్టీఆర్ తో సినిమా చేశాను అని తెలిపాడు. 10ఫ్లాప్స్ రెండే రెండు హిట్స్.. అందంలో దేవకన్య ఈ వయ్యారి భామ.ఆయన ఎవరో కాదు టాలీవుడ్ స్టైలిష్ డైరెక్టర్ సురేందర్ రెడ్డి. కళ్యాణ్ రామ్ హీరోగా నటించిన అతనొక్కడే సినిమాతో దర్శకుడిగా పరిచయం అయ్యేడు సురేందర్ రెడ్డి. తొలి సినిమాతో మంచి విజయాన్ని అందుకున్నాడు ఈ టాలెంటడ్ డైరెక్టర్. సురేందర్ రెడ్డి తన కెరీర్ లో ఎన్నో సూపర్ హిట్స్ చూశారు. అలాగే ఫ్లాప్స్ కూడా చూశారు. ఆయన చివరిగా డైరెక్ట్ చేసిన అఖిల్ ఏజెంట్ సినిమా దారుణంగా నిరాశపరిచింది.అబ్బో.. ఇంత హాట్ బ్యూటీని ఎలా మిస్ అయ్యాం భయ్యా..!! ఈ క్రేజీ భామ గుర్తుందా.?కాగా ఓ ఇంటర్వ్యూలో సురేందర్ రెడ్డి మాట్లాడుతూ ఆసక్తికర విషయాలను బయట పెట్టారు. కెరీర్ స్టార్టింగ్ లోనే ప్రభాస్ ను డైరెక్ట్ చేసే అవకాశం వచ్చిందని తెలిపారు. అతనొక్కడే సినిమా తర్వాత నాకు వరుసగా ఆఫర్స్ వచ్చాయి. అప్పుడే ప్రభాస్ తో సినిమా చేద్దాం అని అంతా సిద్ధం చేసుకున్నా.. కథ కూడా రెడీ అయ్యింది. ఇంతలో ఎన్టీఆర్ తో సినిమా చేయాలని ఓ వ్యక్తి నాతో అన్నారు. ఆయన మాట కాదనలేక ప్రభాస్ సినిమాను పక్కన పెట్టి ఎన్టీఆర్ తో చేశా.. పైగా ఎన్టీఆర్ అప్పటికే స్టార్ హీరో చేయకపోతే బాగుండదేమో అని వెళ్లి ఎన్టీఆర్ ను కలిసి కథ చెప్పా.. ఆ తర్వాత ఆ ప్రాజెక్ట్ ఓకే అయ్యింది. ఆ సినిమానే అశోక్. అయితే ప్రభాస్ కోసం రెడీ చేసుకున్న కథ ఇది. ఈ కథలో కొన్ని మార్పులు చేసి తారక్ తో చేశాను అని చెప్పుకొచ్చారు సురేందర్ రెడ్డి.

# గత్తర లేపిన కుర్ర భామ

ఇప్పుడు నెట్టింట చక్కర్లు కొడుతున్న ఈ క్యూట్ చిన్నారి టాలీవుడ్ క్రేజీ హీరోయిన్ తెలుసా ?. సౌత్ ఇండస్ట్రీలో గ్లామర్ ఇమేజ్ సంపాదించుకున్న ఈ బ్యూటీ ఒక్క సినిమాతోనే సెన్సేషన్ అయ్యింది. బ్యాక్ టూ బ్యాక్ చిత్రాలతో అలరించి తనకంటూ ఓ గుర్తింపు తెచ్చుకుంది.ఇప్పుడు నెట్టింట చక్కర్లు కొడుతున్న ఈ క్యూట్ చిన్నారి టాలీవుడ్ క్రేజీ హీరోయిన్ తెలుసా ?. సౌత్ ఇండస్ట్రీలో గ్లామర్ ఇమేజ్ సంపాదించుకున్న ఈ బ్యూటీ ఒక్క సినిమాతోనే సెన్సేషన్ అయ్యింది. బ్యాక్ టూ బ్యాక్ చిత్రాలతో అలరించి తనకంటూ ఓ గుర్తింపు తెచ్చుకుంది. తనే నేహా శెట్టి.ఇప్పుడు నెట్టింట చక్కర్లు కొడుతున్న ఈ క్యూట్ చిన్నారి టాలీవుడ్ క్రేజీ హీరోయిన్ తెలుసా ?. సౌత్ ఇండస్ట్రీలో గ్లామర్ ఇమేజ్ సంపాదించుకున్న ఈ బ్యూటీ ఒక్క సినిమాతోనే సెన్సేషన్ అయ్యింది. బ్యాక్ టూ బ్యాక్ చిత్రాలతో అలరించి తనకంటూ ఓ గుర్తింపు తెచ్చుకుంది. తనే నేహా శెట్టి.యంగ్ హీరో సిద్ధూ జొన్నలగడ్డ నటించిన డిజే టిల్లు సినిమాతో సూపర్ హిట్ అందుకుంది. ఈ మూవీతో ఒక్కసారిగా గ్లామర్ క్రేజ్ సంపాదించుకుంది. డీజే టిల్లు తర్వాత నేహాకు తెలుగు ప్రేక్షకుల నుంచి ఓ రేంజ్ క్రేజ్ వచ్చేసింది. దీంతో టాలీవుడ్ ఇండస్ట్రీలో నేహాకు వరుస అవకాశాలు క్యూ కట్టాయి.యంగ్ హీరో సిద్ధూ జొన్నలగడ్డ నటించిన డిజే టిల్లు సినిమాతో సూపర్ హిట్ అందుకుంది. ఈ మూవీతో ఒక్కసారిగా గ్లామర్ క్రేజ్ సంపాదించుకుంది. డీజే టిల్లు తర్వాత నేహాకు తెలుగు ప్రేక్షకుల నుంచి ఓ రేంజ్ క్రేజ్ వచ్చేసింది. దీంతో టాలీవుడ్ ఇండస్ట్రీలో నేహాకు వరుస అవకాశాలు క్యూ కట్టాయి.మాస్ కా దాస్ విశ్వక్ దాస్ హీరోగా నటించిన గ్యాంగ్ ఆఫ్ గోదావరి చిత్రంలో కనిపించింది. హీరో కార్తికేయ జోడిగా బెదురులంక 2012 చిత్రంలో నటించింది. అయితే అందమెంత ఉన్న ఇప్పటికీ ఈ ముద్దుగుమ్మ స్టార్ డమ్ మాత్రం రాలేదు.మాస్ కా దాస్ విశ్వక్ దాస్ హీరోగా నటించిన గ్యాంగ్ ఆఫ్ గోదావరి చిత్రంలో కనిపించింది. హీరో కార్తికేయ జోడిగా బెదురులంక 2012 చిత్రంలో నటించింది. అయితే అందమెంత ఉన్న ఇప్పటికీ ఈ ముద్దుగుమ్మ స్టార్ డమ్ మాత్రం రాలేదు.ఓవైపు సినిమాలు చేస్తున్న ఈ ముద్దుగుమ్మ సోషల్ మీడియాలో మాత్రం ఫుల్ యాక్టివ్ గా ఉంటుంది. ఇటీవలే మరోసారి టిల్లు స్క్వేర్ చిత్రంలో కనిపించింది. ఆ తర్వాత మరో ప్రాజెక్ట్ అనౌన్స్ చేయలేదు.ఓవైపు సినిమాలు చేస్తున్న ఈ ముద్దుగుమ్మ సోషల్ మీడియాలో మాత్రం ఫుల్ యాక్టివ్ గా ఉంటుంది. ఇటీవలే మరోసారి టిల్లు స్క్వేర్ చిత్రంలో



Editor, printer, published Owned by CHINTHALA RAMAKRISHNA Gummadidala (M&V) SANGAREDDY DIST TELANGANA State 502313 ph 8499902850/RNI NO:TELTEL/2022/81794